సంపుటం 18 సంచిక 99

రిజిస్టరు నెం. H 45 స్థాపితము 1925

గోలకొండపత్రిక

14—4—1960 హైద్రాబాద్ గురువారం

సంపాదకుడు. ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఎ.

4 పేజీలు 7 నయాపైసలు

101247

అంతర్జాతీయకోర్టు తీర్పుకు హర్షామోదాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13: భారత దేశములోని పోర్చుగల్ స్థావరాలు దాద్రా నాగర్ హవేలీలకు పోర్చుగల్‌కు సైన్యాన్ని పంపే హక్కు లేదని అంతర్జాతీయ న్యాయస్థానము యిచ్చిన తీర్పును ఇక్కడి పరిశీలకులు ఆహ్వానిస్తున్నారు. ఆ స్థావరాలపై పోర్చుగల్‌కు సార్వ భౌమాధికారము లేదని స్పష్టీకరించడముపట్ల హర్షము వెలిబుచ్చబడింది. గోవా రాజకీయ కన్వెన్షన్ కార్యదర్శి శ్రీ వి. ఎన్. లవండెకూడ హేగ్‌కోర్టు తీర్పుపట్ల హర్షాన్ని వ్యక్తపరుస్తూ ఒక ప్రకటన చేశారు. గోవా జాతీయ సంఘము బొంబాయిలో ఒక ప్రకటన చేస్తూ ఆ తీర్పుపట్ల హర్షాన్ని వ్యక్తపరించింది.

భూస్వాముల సహకార సేద్య విధానం!

మీరట్, ఏప్రిల్ 13: ప్రభుత్వము భూమిపై కమతాలు నిర్ణయించి సేకరించాలనుకొంటున్న భూమికంటె స్వచ్ఛందంగా యివ్వడముద్వారా సేకరించబడిన భూమి చాల యెక్కువ ఉంటుందని ఆచార్య వినోబాభావే నిన్న యిక్కడ అన్నారు. భూములు లేనివారికి భూములన్ని సేకరించడానికి భూదానోద్యమం చక్కని పద్ధతి అన్నారు. అదనపు భూమిని తమలోనే నిలుపుకొనే నిమిత్తం తమ కుటుంబ సభ్యులు లేక కొద్దిమంది యితరులతో సహకార సేద్యానికి భూస్వాములు పూనుకొంటున్నారని ఆయనన్నారు. ఇంతవరకూ 40 లక్షల ఎకరాల భూమిని సేకరించి 10 లక్షల ఎకరాలను భూములు లేనివారికి పంచామన్నారు.

వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమల స్థాపనకు ప్రాధాన్యం

వ్యవసాయాన్ని ఒక పరిశ్రమగా చూడాలి

లేకుంటే తృతీయప్రణాళికలో అది చిక్కు సమస్యగాఉంటుందని శ్రీ తిమ్మారెడ్డి భావం

హైద్రాబాద్, ఏప్రిల్ 13

వ్యవసాయాన్ని ఒక పరిశ్రమగా పరిగణిస్తేనేతప్ప తృతీయ ప్రణాళికలో అదిఒక చిక్కు సమస్యగా ఉంటుందని మా జీ వ్యవసాయ మంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి అన్నారు.

తృతీయ ప్రణాళికా కాలానికి ధాన్యాలధరల నిర్ణయాన్ని పరిశీలించే నిమిత్తం ఏప్రిల్ 17 న ప్లానింగ్ కమీషన్ ముఖ్యమంత్రులు సమావేశమౌతున్నారని, తృతీయ ప్రణాళిక విషయానికి యీ అంశం చాలముఖ్యమైనదనీ శ్రీ తిమ్మారెడ్డి అన్నారు.

ద్వితీయ ప్రణాళికలో వ్యవసాయ సమస్యను ప్లానింగ్ కమీషన్ జయప్రదంగా పరిష్కరించలేక పోయిందన్నారు. వ్యవసాయాన్ని పరిశ్రమగా పరిగణించి తిండి గింజల ధరల్ని నిర్ణయించే ఉత్పత్తి ఖర్చును ఆర్థిక వేత్తలు పరిశీలిస్తే తప్పించి తృతీయ ప్రణాళికలో వ్యవసాయం ఆటల సమస్యగానే ఉండిపోతుందన్నారు. ప్లానింగ్ కమీషన్ యీసమస్యను శాస్త్రీయప్రాతిపదికపై పరిశీలించడానికి భయపడుతుందర్థమైనదని అన్నారు.

వ్యవసాయదారులు విని యోగించుకొనే వస్తువులధరలకు కంట్రోలులేదని, కంట్రోలు ఉన్న పరకులు బ్లాకు మార్కెట్లలోనే లభిస్తున్నవనీ మాజీమంత్రిఅన్నారు. భూమిశిస్తు, నీటి తీరువా పెంచాలనే ఆలోచన ఉంది. పన్నులు, సర్ ఛార్జీలు, లెవీలు, వాడిమ్య పంటలపై పెన్నులు యివ్వటికే ఉన్నవి డీసల్ నూనెధర విపరీతంగా పెరిగింది. ఎలక్ట్రిసిటీ రేటు, రవాణారేట్లుకూడ పెంగవచ్చు.

ఇప్పుడు నిర్ణయించబడిన ధరలు సంతృప్తికరంగాలేవు. అందువలనతృతీయ ప్రణాళికలోధరల్ని నిర్ణయించేటప్పుడు వాస్తవిక దృక్పథాన్ని అవలంబించాలనీ అధికోత్పత్తికి రైతులు పూనుకొనే వాతావరణాన్ని సృష్టించాలనీ, తిండి గింజలు, యితర వ్యవసాయ వస్తువుల దిగుమతుల్ని నిలిపివేసే మార్గం ఆలోచించాలనీ ఆయనన్నారు.

దలైలామాకు విదేశీ మారకద్రవ్యం సమకూర్పు

రాజ్యసభలో ప్రశ్నోత్తరాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13

అతిథిదేశంగా ఉన్న భారతదేశపు అభిప్రాయాలకు విరుద్ధంగా యీనోలో వాదించుకొనేందుకు ప్రతినిధివర్గాన్ని పంపేనిమిత్తం దలైలామాకు విదేశీ మారకద్రవ్యం ఇవ్వించడము ఎంతమాత్రం సబబుకాగలదని నేడు రాజ్యసభలో శ్రీ భూపేశ్ గుప్త (కమ్యూ) ప్రశ్నింపగా ప్రధానినెహ్రూ జవాబిస్తూ దలైలామానునూతనదృక్పథం వివరించుకొనేందుకు నిరోధించడం మర్యాదకాదని భారతప్రభుత్వం అభిప్రాయ పడిందన్నారు.

కమ్యూనిటీ నాయకత్వ రంగంలో మాగ్సేసె బహుమతిని దలైలామా తరవున పొందడానికి రు 8 వేల విలువ గలవిదేశీద్రవ్యంముగ్గురికిఇవ్వబడిందనీ అలాగే యీనోలో తన దృక్పథాన్ని వాదించేందుకు పంపేవారికయి రు. 25 వందలు విలువగల విదేశీద్రవ్యం దలైలామాకు సమకూర్చబడిందనీ డిప్యూటీ మంత్రిణి శ్రీమతి మీనన్ తెలిపారు.

మాగ్సేసే బహుమతి ద్వారా దలైలామా భారత దేశంలో నికిరు. 47500 తెచ్చారని కూడా ఆమె వివరించింది.

శ్రీజస్వంతసింగు (డెమోక్రాట్) ప్రభుత్వ అభిప్రాయాలకు విరుద్ధాభిప్రాయాలుగల కార్యక్రమాలనుకొనసాగించుకోడానికి వీలుగా రాజకీయ పక్షాలప్రతినిధులకే విదేశపర్యటనలకై విదేశీ మారక ద్రవ్యం ఇస్తున్నప్పుడు దలైలామాకు ఇవ్వడం దోషమాఅని ప్రస్తావించగా సభవారు గొల్లున నవ్వారు, జవాబు ఏమీ ఇవ్వబడలేదు.

ఆస్తిపన్ను హెచ్చింపుకు నిరసనగా 'హర్తాళ్'

కడప ఏప్రిల్ 13

ఆస్తిపన్ను బాగా పెరిగిపోయినందుకునిరసనగా కడపలో నిన్న సంపూర్ణ "హర్తాళ్" జరిగింది. స్థానికపన్నులు చెల్లించేవారిసంఘం దీన్ని నిర్వహించినది. పాపులు, హోటళ్ళు అన్నీ మూసివేయబడినవి.

బురదనుండి మందు

మాస్కో, ఏప్రిల్ 13

జోరోత్పత్తికి తోడ్పడగల లక్షణాలతో కూడిన "హ్యూమిసాల్" అనే మందును ఇస్తోనియన్ శాస్త్రజ్ఞులు సముద్రపు బురదనుండి తయారుచేశారు.

ఈమందును కండరాలలోకి ఇంజక్షన్ ద్వారా ఎక్కిస్తే వాపులను అరికడుతుంది ఈమందు ఆంతరంగిక లాలా జలాలమీద మంచి ప్రభావం చూపుతుంది. కీళ్ళ వ్యాధులపై బాగా పనిచేస్తుంది. ఆరోగ్య కేంద్రాలలోనూ, ఆస్పత్రులలోనూ కూడా యీమందును వాడవచ్చును.

ఇస్తోనియన్ సముద్రతీరములోనూ, దీవులలోనూ యీ మందుకు కావలసిన బురద దొరుకుతుంది. బాల్టిక్ ప్రాంతములో యీ బురద ఆరోగ్య కేంద్రాలలో వుపయోగించబడుతూంది. (-టాస్)

చిన్న మొత్తాల పొదుపు ఉద్యమ కృషి

దక్షిణ రాష్ట్రాలన్నింటిలోకి ఆంధ్రప్రదేశ్ దే అగ్రస్థానం

హైద్రాబాదు, ఏప్రిల్ 13

చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం విషయములో 1960 ఫిబ్రవరి వరకూ లక్ష్యమైన తాజా సమాచారాన్ని బట్టి దక్షిణ రాష్ట్రాలలోకల్లాఆంధ్రప్రదేశ్ ఉత్తమ ఫలితాలను సాధించినదని తేలింది. జాతీయ చిన్న మొత్తాల పొదుపు ఉద్యమాన్ని తీవ్రతరము చేసిన తర్వాత మూడవ సంవత్సరము గడుస్తున్నది. ఆంధ్రప్రదేశ్‌లోనికొన్ని ప్రాంతాలలో వాతావరణ పరిస్థితులు అనుకూలముగా లేక పోయినా పై అభివృద్ధి సాధించబడింది.

ఆంధ్రప్రదేశ్ జాతీయ పొదుపు ఉద్యమ సలహా సంఘము తొలి సమావేశములో పై విషయాలు వెల్లడించబడ్డాయి. ఆసమావేశము నిన్ననిక్కడ జరిగింది. రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, ప్రణాళిక సమాచార మంత్రి శ్రీ పి రంగారెడ్డి ఆ సంఘంలోని యితర సభ్యులు ఆ సమావేశానికి హాజరైనారు.

1959-60లో జరిగిన కృషిని సమీక్షించిన మీదట వర్తమాన ఆర్థిక సంవత్సరానికూడ చిన్న మొత్తాల సేకరణ లక్ష్యం 9కోట్ల రూపాయలుండాలని నిర్ణయించారు ఆంధ్రప్రదేశ్ జాతీయ చిన్న మొత్తాల పొదుపు వ్యవహారాల ప్రాంతీయ అధికారి శ్రీ అబ్దుల్ హక్ నిధికి వందన సమర్పణ చేశారు.

తృతీయ ప్రణాళికలో ఉంటుందని శ్రీనందా

ముసాయిదా ప్రకటించబడిన తరువాత పరిశీలనకు నాల్గుకాంగ్రెసుకమిటీల ఏర్పాటు

పన్నుల ప్రతిపాదనలు కొన్ని తగ్గించుకోబడవచ్చు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13

వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమల్ని నెలకొల్పే విషయమై ద్వితీయ ప్రణాళికలో శ్రద్ధవహించలేదనీ, తృతీయ ప్రణాళికలో ఆవిషయంలోశ్రద్ధ చూపుతామనీ ప్లానింగ్ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడిక్కడ అన్నారు.

తృతీయ పంచవర్ష ప్రణాళిక ముసాయిదా తయారు కాగానే దానిపై చర్చ జరపడానికి కాంగ్రెసు పార్లమెంటరీ నాలుగు కమిటీలను ఏర్పాటు చేస్తుంది.

కాంగ్రెసుపార్టీ ఆర్థికకమిటీలసమావేశములో ఆ కమిటీల ఏర్పాటుకు నేడు ప్లానింగ్ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా అంగీకరించారు.

ప్రణాళికకు సహజ సంపదలు, కార్మిక సమీకరణ, పరిశ్రమల అభివృద్ధి మున్నగు అంశాల్ని ఆ కమిటీలు పరిశీలిస్తాయి. శ్రీమతి సావిత్రీనిగం ఆ కమిటీలు ఏర్పడాలని సూచించినది.

పార్లమెంటు ప్రస్తుత సమావేశములోనే మూడోప్రణాళిక ముసాయిదాను ప్రవేశపెట్టే ప్రయత్నము చేస్తామనీ, అది సాధ్యపడకుంటే సమావేశానంతరము విడుదలవుతుందనీ శ్రీ నందా అన్నారు.

చర్చ సందర్భములో సభ్యులు పరిశ్రమల అభివృద్ధి, రవాణాలు, విద్యాభివృద్ధి విషయమై వెనుకబడిన రాష్ట్రాలకు ప్రాధాన్యనము యివ్వాలని సభ్యులన్నారు. ద్వితీయ ప్రణాళికలో వెనుకబడిన ప్రాంతాలకు తగు ప్రాధాన్యం యివ్వక పోవడము నిజమేనని, తృతీయ ప్రణాళికలోతగు శ్రద్ధ తీసుకొంటామనీ శ్రీనందాహామీ యిచ్చారు.

కొత్త పన్నులలో కొన్నితగ్గించబడవచ్చు

కొత్తపన్నులప్రతిపాదనలపై పార్లమెంట్ లో వెలిబుచ్చిన అభిప్రాయాలదృష్ట్యా ఆర్థికమంత్రి శ్రీ మురార్జీదేశాయ్ కొన్నిటిని తగిస్తూ వచ్చేవారం ప్రకటిస్తారని తెలుస్తున్నది. ఎక్స్‌పోజుఅయిన ఫిల్ముల, డీసల్ నూనె, మోటార్ కార్లు, సైకిళ్ళు, వస్త్రంపై ఎక్సయిజుసుంకాలు తగ్గించబడవచ్చునని భావించబడుతున్నది.

పార్లమెంటరీ కాంగ్రెసుపార్టీ ఆర్థిక స్థాయీసంఘసమావేశం నేడిక్కడజరిగినప్పుడు ఆర్థికమంత్రి శ్రీ మురార్జీదేశాయ్ పార్లమెంటులో పన్నులప్రతిపాదనలపైవెలిబుచ్చినఅభిప్రాయాల్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదన్నారు. ఆర్థికబిల్లుపై చర్చ జరిగేటప్పుడు వచ్చేవారం తాను సౌలభ్యాల్ని ప్రకటిస్తానన్నారు.

జీవితభీమాకార్పొరేషన్ పెట్టుబడి విధానాన్ని, దానిపై శ్రీవి సుబ్బయ్య (మదరాసు) విమర్శల్ని కమిటీ పరిశీలించినది. ఈవిషయమైసభలో తానొక ప్రకటనచేస్తానని శ్రీదేశాయ్ అన్నారు.

తాత్కాలిక చీఫ్ సెక్రటరీగా ఉన్నితన్

హైద్రాబాద్, ఏప్రిల్ 13

చీఫ్ సెక్రటరీ శ్రీ ఎంపి. పాయ్ రెండు మాసాల పర్యటన నిమిత్తం బ్రిటన్ వెడుతున్న సందర్భంలో రేవిన్యూలోర్డు ప్రథమ సభ్యుడు శ్రీ కె ఎం ఉన్నితన్ చీఫ్ సెక్రటరీ పదవిని కూడ నిర్వహిస్తారు.

పాయ్ ఏప్రిల్ 19 న మద్రాసుకు వెళ్ళి 30న బ్రిటన్‌చేరి జూన్ 19 న హైద్రాబాద్ తిరిగి వస్తారు.

కామన్వెల్తు ప్రధానులు దక్షిణాఫ్రికా సమస్యను చర్చించవచ్చు

రాజ్యసభలో శ్రీ నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13

దక్షిణాఫ్రికాలోని ప్రస్తుత తీవ్ర ప్రమాద పరిస్థితి కామన్వెల్తు ప్రధానుల సభలో చర్చకు రావచ్చునని నేడు రాజ్యసభలో శ్రీ భూపేశ్ గుప్త (కమ్యూ) ప్రశ్నకు జవాబుగా ప్రధాని శ్రీ నెహ్రూ అన్నారు. బ్రిటిష్ ప్రధానికి యీ సమస్య అజెండాకు చేర్చాలని ఇండియా సూచన ఏమీ చేయలేదుగాని దక్షిణాఫ్రికా సమస్యను గూర్చి చాలా తర్జన భర్జనలున్నందున ఆ విషయం చర్చకు వస్తే రావచ్చు అని ఆయన వివరించారు.

ట్రాన్స్‌వాల్ లోని పిటర్స్‌బర్గులో గల 800 మంది దక్షిణాఫ్రికా భారతీయుల్ని ఇళ్ళు విడిచి వెళ్ళిపొమ్మని దక్షిణాఫ్రికా ప్రభుత్వం కావించిన ఉత్తర్వుపై భారత ప్రభుత్వం తేకొనగల చర్య ఏమీ లేదనీ వారు భారతీయ జాతికి చెందినవారైనా దక్షిణాఫ్రికా వారేనని అసలీ విషయంలో భారత ప్రభుత్వాభిప్రాయాలు యీనోలో పదేపదే వెల్లడించబడుతూనే ఉన్నాయనీ మరో ప్రశ్నకు డిప్యూటీమంత్రిణి శ్రీమతి లక్ష్మీ మీనన్ తెలిపారు.

ఈ సమస్యపట్ల ఇండియాకు చారిత్రక, సాంస్కృతిక, మానవతా ప్రయోజనాలకు చెందిన శ్రద్ధాసక్తులున్నందువల్లనే మాటిమాటికీ యీ సమస్యపై యీనోలో భారత ప్రభుత్వం అభిప్రాయాలు ప్రకటిస్తున్నదని శ్రీ నెహ్రూ అన్నారు.

దక్షిణాఫ్రికాలో భారతీయులు, ఆఫ్రికన్లు కూడా చాల బాధలకు లోనవుతున్నారనీ అయినా కామన్వెల్తుద్వారా ఇండియా ఏమీచర్య తేకొనజాలదనీ నెహ్రూ వివరించారు.

జర్మనీపై పశ్చిమ రాజ్యాలమంత్రుల ఏకీభావం

వాషింగ్టన్, ఏప్రిల్ 13

నలుగురు పశ్చిమ రాజ్యాల విదేశాంగ మంత్రులూ నేడిక్కడ సమావేశమై జర్మనీపై సంపూర్ణమయిన అంగీకారానికివచ్చారని ప్రకటించబడింది. ఈ ఒప్పందం పరిపూర్ణమైనది గనుక ఆ అంశంపై మంత్రులు మరోసారి సమావేశం కారని అమెరికా విదేశాంగ మంత్రి హెర్టర్ అన్నారు

అణుప్రయోగాల విషఫలితాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13

సహారాలోఫ్రెంచివారి అణుప్రయోగాల ఫలితంగా దేశంలోని రేడియోధార్మికశక్తిపెరిగిందనిరాజ్యసభలోఒకప్రశ్నకు జవాబిస్తూ ప్రధాని నెహ్రూ అన్నారు.

అణుప్రయోగాలకు భారత ప్రభుత్వ వ్యతిరేకత ఫ్రెంచిఅధికారులకు తెలుపబడిందన్నారు. తాను ప్యారిస్‌లో ప్రెసిడెంట్ డిగాలీని కలిసినప్పుడు యీవిషయం చర్చకు వస్తుందోలేదో చెప్పలేననీ, కొద్దినేపేఆయనతో చర్చిస్తాననీ నెహ్రూఅన్నారు.

రక్షణ విజ్ఞానశాస్త్ర అభివృద్ధిని ప్రోత్సహించాలి

ప్రధాని నెహ్రూ ఉద్బోధ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13

ప్రధానినెహ్రూ నేడిక్కడ రక్షణ విజ్ఞాన శాస్త్ర పరిశోధనాలయములో రక్షణ పరిశోధనా సంస్థ సభ్యుల నుద్దేశించి ప్రసంగిస్తూ యీ దేశములో రక్షణ విజ్ఞాన శాస్త్రాభివృద్ధిని ప్రోత్సహించాలన్నారు.

మనకు కావలసిన రక్షణపరికరాల్ని యిక్కడ ఉత్పత్తి చేయకుండా దిగుమతి చేసుకొంటుంటే మనదేశం ఎవరిపైనో ఆధారపడుతూనే ఉండాలి. విదేశాల నుండి ఉత్తమశ్రేణి ఆయుధాల్ని దిగుమతి చేసుకొనేకంటే మనదేశంలోనే రెండో రకం ఆయుధాల్ని తయారు చేసుకోవడం వాంఛనీయమన్నారు.

దేశంలో మతంపట్ల మంచి నమ్మకం గలవారిలో ఒకడైన ఆచార్యవినోబాభావేయే రాజకీయాలు, మతం మరుగున పడినవనీ, శాస్త్రం, ఆధ్యాత్మిక దృష్టి అవసరమనీఅన్నారంటే మానవ జీవితంలో శాస్త్రప్రభావం ఎంతఉందో స్పష్టపడుతుందనిశ్రీ నెహ్రూఅన్నారు.

96 గురు చనిపోయిన అగ్నిప్రమాదం, పెనుగాలి

షహరన్‌పూర్ బాధితులపట్ల రాష్ట్రపతి సానుభూతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13

గత ఏప్రిల్ 5న షహరన్‌పూర్ జిల్లాలో గాలి దుమారాలు జరిగిన అగ్నిప్రమాదములో అస్తికి, ప్రాణానికి కలిగిన నష్టానికి రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ తన సానుభూతిని తెలియ జేశారు

ఆ సుఫాను, అగ్ని ప్రమాదాలలో 96 గురు చనిపోవడము, 50 గ్రామాలలో 2000 యిండ్లు నేల మట్టము కావడము జరిగింది.

లోయర్ గ్రేడ్ టీచర్లకు వేతనంలో రు. 5 హెచ్చింపు

ఎయిడెడ్ సెకండరీ స్కూళ్లలోని ఇతర ఉద్యోగులకు కూడా పేకమిటీసిఫార్సులఅమలు

హైద్రాబాద్, ఏప్రిల్ 13

రాష్ట్రంలోని దాదాపు 9 వేల మంది లోయర్ గ్రేడ్ టీచర్లకు ఏప్రిల్ 1 వ తేదీనుండి దామాషాగా 5 రూపాయలు వేతనం అధికమయ్యేట్లుగా నేడు ప్రభుత్వం మంజూరుచేస్తూ ప్రకటించింది.

ఈ నిర్ణయం వర్తించగల టీచర్లకు ఆంధ్రలో స్కేలులేదు. ఒక మొత్తం మాత్రం జీతంగా ఇవ్వబడుతున్నది. తెలంగాణలో వీరు 30-42 1/2 స్కేలులో ఉండేవారు. పేకమిటీ సిఫార్సుల ప్రకారం వీరు 28-1-40 స్కేలులో ఉంచబడ్డారు. కాని వారందరినీ ఏప్రిల్ 1 నుండి 30-1-45 స్కేలులో ఉంచడానికి ప్రభుత్వం నిర్ణయించింది.

తెలంగాణ ప్రాంతీయ సంఘం విద్యాశాఖల సిఫార్సులనుబట్టి, టీచర్ల యూనియన్ డిమాండును బట్టి ప్రభుత్వం యీ నిర్ణయం తీసుకోబడినట్లు నేడు ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలియబరిచారు. ఈ నిర్ణయం ద్వారా తెలంగాణలో 2500 మందికి, ఆంధ్రలో 500 మందికి లాభం కలుగుతుంది.

ప్రభుత్వానికి దీనివల్ల ఏడాదికి 2 లక్షలు అదనంగా ఖర్చు కాగలదని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

పేకమిటీ సిఫార్సుల్ని ఎయిడెడ్ సెకండరీ పాఠశాలల్లోని ఉపాధ్యాయేతర ఉద్యోగులకుకూడా వర్తింపజేయాలని ప్రభుత్వం నిశ్చయించినట్లు శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు, వారిని తగు పే స్కేళ్ళలో స్థిరపరుస్తారు. ఇందువల్ల ఏటా మరోలక్షన్నర ఖర్చు పెరుగగలదని ఆయన అన్నారు.

అవసరమైతే మద్యనిషేధ చట్టం సవరణ

రాష్ట్రంలో మద్యనిషేధ కార్యక్రమాలను నిర్వహించేందుకు ఒక నిర్దిష్ట వ్యవస్థను ఏర్పాటుచేసే విషయం ఇంకా ఆలోచనలో ఉందనీ అవసరమైతే మద్యనిషేధ చట్టం సవరించబడుతుందనీ నేడొక ప్రభుత్వ ప్రతినిధి వెల్లడించారు. ప్రస్తుతం పోలీసు శాఖయే మద్యనిషేధ వ్యవహారాల్ని కూడా నిర్వహిస్తున్నది. ఎక్సయిజు శాఖలోనే ఒక ప్రత్యేక వ్యవస్థ యీ అవసరానికై ఏర్పాటు కావచ్చునని ఆ ప్రతినిధి ప్రస్తావించారు.

మంత్రి వర్గంలో విభేదాలు లేవు

మంత్రి శ్రీ పట్టాభిరామారావు వివరణ

హైద్రాబాద్, ఏప్రిల్ 13

భూసంస్కరణల సమస్యపై మంత్రివర్గంలో విభేదాలు పొడసూపాయని కొన్ని పత్రికలల్లో వెల్వడినవార్తల్ని గురించి నేడువిద్యామంత్రి శ్రీఎస్. బి. పి. పట్టాభిరామారావు విలేఖరులకు చెప్పారు.

ఈవార్తలన్నీ "ఇలాజరిగితే బాగుండును" అని భావించేవారు సృష్టించిన వేనంటూ శ్రీ పట్టాభిరామారావు ప్రజాస్వామ్యసంస్థలో ప్రతివారికీ తమ అభిప్రాయాలు వెల్లడించేహక్కుఉందనీ అందువల్ల అభిప్రాయ భేదాలకు అవకాశంకూడా ఉంటుందనీ అన్నారు. అలాంటి భేదాభిప్రాయాలుంటే పరస్పర చర్చలద్వారా పరిష్కారం చేసుకోబడతాయని మంత్రి అన్నారు.

అందువల్ల ఈవార్త నిరాధారమనీ యీ భూసంస్కరణల సమస్య ఆధారంగా మాత్రం మంత్రివర్గంలో ఎట్టి అభిప్రాయ భేదాలూ క్లిష్టతలు నిర్మాణమై లేవనీ శ్రీ పట్టాభి రామారావు చెప్పారు.

కార్మికుల ప్రస్తుత జీతాల్ని హెచ్చించాలి

కార్మిక మంత్రికి మహాదేవ్‌సింగ్, గోవిందాచారి మెమోరాండం

హైద్రాబాద్, ఏప్రిల్ 13

ఆంధ్రప్రదేశ్ మజ్దూర్ సంఘ నాయకులు శ్రీ బి.ఎస్. మహాదేవ్‌సింగ్, ఎం. గోవిందాచారిగారలు కార్మిక మంత్రి శ్రీనూకల రామచంద్రారెడ్డిని కలుసుకొని కార్మికుల ప్రస్తుత వేతనాల్ని ప్రభుత్వంసవరించాలని కోరుతూ ఒక మెమోరాండంను సమర్పించారు.

కన్సిలియేషన్ కార్యక్రమంలో గైకొన్న నిర్ణయాల్ని అమలు జరపడంలోకూడ చాల జాప్యంజరుగుతున్నదనీ, అట్టిజాప్యాన్ని తొలగించాలనీ ఆ మెమోరాండం మంత్రిని కోరింది. ఎలక్ట్రిసిటీ శాఖ, వాటర్ వర్క్సు, పి.డబ్ల్యు.డి. వర్క్సుపావులు మున్నగు వాటిలో గైకొన్న నిర్ణయాలు వాటి గెండ్లనుండి అలాగే ఉన్నవి.

ప్రభుత్వం క్రమశిక్షణ కోడ్‌ను అమలు జరపడంలేదనీ, కార్మికులకు మేనేజిమెంట్లలో ప్రాతినిధ్యం యివ్వడం లేదనీ మెమోరాండం పేర్కొన్నది.

కార్మికులకు గృహవసతి ఏర్పాట్లు లేవనికూడ ఆ మెమోరాండంపేర్కొన్నది. ప్రభుత్వపరిశ్రమలలో ఐ. ఎన్. టి యు సి. పట్ల పక్షపాతం చూపబడుతుందనీ, కార్మిక సంఘాలలో ప్రముఖ పాత్ర వహిస్తున్నవారిపై చర్యగైకొంటున్నారనీ కూడ ఆ మెమోరాండం వివరించినది.

ఆయూబ్-నెహ్రూ సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13

తానుపాకిస్తాన్ అధ్యక్షుడుఅయూబ్ ఖానుతో సమావేశం జరిపే ప్రతిపాదన ఏమీలేదని నేడు రాజ్యసభలో ప్రధాని నెహ్రూ అన్నారు. కామన్వెల్తు ప్రధానులసభలో మాత్రం ఇరువురు తటస్థపడగలరు. తానెప్పుడూ కూడా సమావేశానికి సుముఖమేనని అయూబ్‌ఖాను పేర్కొన్నట్లు తాను సమావేశానికి విముఖుడను కాననీ నెహ్రూ అన్నారు. కాశ్మీర్ సమస్యపై నాసర్ మధ్యవర్తిత్వ ప్రతిపాదన కూడ ఏమీలేదని శ్రీ నెహ్రూ మరో ప్రశ్నకు జవాబిచ్చారు.

బడిన తరగతుల మహాసభలు నేడే ప్రారంభ(ప్రముఖులుండుదనీ, వెనుకబడిన కులాల వారంతా హాజరుకావాలనీ కోరుతున్నారు.

విమానాల్లో త్రాగవచ్చు గాని స్మృతి తప్పరాదట

లోకసభలో పౌరవిమానయాన శాఖ డిప్యూటీ మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13

త్రాగుమత్తెక్కిన పరిస్థితిలోవిమానం ఎక్కడంగాని మత్తులోఉండి విమాన ప్రయాణం చేయడంగాని నిషిద్ధమే తప్ప విమానంలోఉండి త్రాగకూడదన్న నిషేధంలేదని పౌరవిమానయాన శాఖ డిప్యూటీ మంత్రి అహ్మద్ మొహియుద్దీను లోకసభలో తెలిపారు.

ఫిబ్రవరి 9 న కలకత్తా-ఢిల్లీలమధ్య గల పాయింత్రపు వైకౌంటు విమానంలో ఒక ప్రయాణికుడు తప్పత్రాగి గలభాచేసిన ఉదంతాన్ని ఆయన ప్రస్తావించారు. తర్వాత ఆ ప్రయాణికుడు క్షమాపణ కోరినందున చర్యఏమీ తీసుకొనబడలేదట. దేశంలో విమాన ప్రయాణాలందు సారాయాలు, మత్తుపానీయాలు ఇవ్వబడవనికూడ ఆయన చెప్పారు. ప్రయాణికులు తాము తెచ్చుకొని త్రాగవచ్చునట.

ఉభయనగరాలలో నిరుద్యోగ నిర్మూలన

తగుపథకాలు సమర్పించవలసిందిగా పారిశ్రామికవేత్తలకు, ప్రజలకు రాష్ట్రప్రభుత్వ విజ్ఞప్తి

హైద్రాబాద్, ఏప్రిల్ 13

హైద్రాబాదు,సికింద్రాబాదు నగరాలలో నిరుద్యోగాన్ని తొలగించే పథకాలు, సూచనలుచేయవలసిందిగా పారిశ్రామికవేత్తలు, ప్రజలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరుతున్నది.

ప్రభుత్వం నేడు విడుదలచేసిన ఒక పత్రికా ప్రకటనలోఉభయనగరాలలో నిరుద్యోగసమస్యను పరిశీలించేనిమిత్తం ప్రభుత్వం నియమించిన కమిటీ తనపనిని పూర్తిచేసిందనీ పరిస్థితిని ఎదుర్కొని తగుసహాయాన్ని చేసేందుకు కొన్నిచర్యల్ని సత్వరమే గైకొనాలని ప్రభుత్వం ఆతృతగాఉందనీ పేర్కొన్నది. ఉభయనగరాలలో ప్రణాళికాబద్ధంగా ఉద్యోగకల్పనకు కొన్నిపథకాల్ని అమలుజరపడానికి అవసరమైన చర్యల్ని గైకొనేనిమిత్తం లఘుపరిశ్రమలమంత్రి మార్గదర్శకత్వంలో పరిశ్రమలశాఖ పూనుకొంటుంది.

ఉన్నవాటిని విస్తరింపజేయడం ద్వారాగాని కొత్తవాటిని నెలకొల్పటంద్వారాగాని లఘుపరిశ్రమలలో ఉద్యోగకల్పనకు చాల అవకాశాలున్నవి.

బనారస్ చీరెలు

వివాహాలకొఱకు గొప్ప స్టాకువచ్చినది.

దయచేసి ఒకసారి రాగలరని ప్రార్థన.

నీలకంఠం నర్సింలు

బట్టలదుకాణం

కోఠి, సుల్తాన్ బజార్, హైద్రాబాదు.

A. A.

కాలువనీటి వివాదంపై పాక్ కొత్త ప్రతిపాదనలు

పరిష్కరింపబడిన అంశాలపైకూడ చేసినట్లు లోకసభలో మంత్రి ఇబ్రాహిం ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13

విద్యుచ్ఛక్తి, నీటిపారుదల శాఖలమంత్రి హాఫీజ్ మహ్మదు ఇబ్రాహీం నేడు లోకసభలోతన శాఖ పద్దులపై జరిగిన చర్చకు జవాబిస్తూ కాలువనీటి వివాదంలో లోగడనే పరిష్కరించబడిన అంశాలపై పాకిస్తాన్ క్రొత్తప్రతిపాదనలు చేసిందన్నారు. అయినా ప్రస్తుతం వాషింగ్టన్‌లో జరుగుతున్న చర్చలు విఫలం కాబోవచ్చునన్నారు.

పాకిస్తాన్ చేసిన కొత్తప్రతిపాదనల్ని వివరించక, పరిష్కారాన్ని కుదుర్చుకొన్నప్పుడు యీఅంశాల్ని రహస్యంగా ఉంచాలని నిర్ణయించబడిందని మంత్రి అన్నారు, ప్రపంచబ్యాంకు కాలువనీటి పరిష్కారాన్ని సాధించగలదనే ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు.

మంత్రి సమాధానానంతరం సభ రు. 9 కోట్ల 42 లక్షలవరకూగల నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖ డిమాండ్లను ఆమోదించినది.

వ్యవసాయం, కుటీరపరిశ్రమలకు విద్యుచ్ఛక్తి రేట్లను తగ్గించడాని కొక కమిటీ వేయ బడుతుందని మంత్రి అన్నారు.

గుంటూర్‌లో వెనుకబడిన తరగతుల మహాసభలు

హైద్రాబాద్, ఏప్రిల్ 13

ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంఘాధ్యక్షుడు శ్రీ గౌతు లచ్చన్న, (ఎం.ఎల్.ఏ) ఒకప్రకటనలో సాంఘిక, విద్యావిషయిక వెనుకబడిన తనాన్ని కేవలం దారిద్ర్యపాతిపదికపైనే యితర వెనుకబడిన తరగతుల్ని నిర్ణయించాలని అభిప్రాయపడ్డారు గుంటూరులో ఏప్రిల్ 16, 17, 18 తేదీలలో జరిగే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల మహాసభకు పతి(పాముఖ్యంఉందనీ, వెనుకబడిన కులాలవారంతా హాజరుకావాలనీ కోరుతున్నారు.

దక్షిణజోన్‌నుండి బియ్యం ఎగుమతి

రైలు బుకింగులమీద నియమ నిబంధనలు

హైదరాబాద్, ఏప్రిల్ 13

కేంద్ర ప్రభుత్వం 1960 దక్షిణ ఆహార మండలం - (రైలు బుకింగ్‌ల మీద నియమ బంధనలు) ఆర్డరును వెంటనే అమలులోకి వచ్చేట్టు జారీచేసింది. ఈ ఆర్డరు క్రింద ఏవ్యక్తి గాని ఈమండలంలోని ఏరైల్వే స్టేషను నుంచయినా ఇతర నిషేధపు ఉత్తర్వు క్రింద వున్న స్టేషనులకు బియ్యాన్ని రవాణాచేయటం గాని అందుకు ప్రయత్నించటము గాని, బుక్ చేయటం గాని చేయకూడదు. ఈ నియమ బంధనలు దిగువ రవాణాలకు బద్ధమై వుండవు. 1. ప్రభుత్వ పద్దుమీద, 2. మిలిటరీక్రెడిట్ నోటుల క్రింద, 3. కేంద్ర ప్రభుత్వ అనుమతి పొందిన రవాణాలు.

అగ్గిపుల్లలతయారీకి ఉపయోగించే కొయ్యతోటల పథకం.

తెలంగాణా ప్రాంతానికి చెందిన పైపథకం 1960-61 సంవత్సరానికి కూడ రూ. 1500 వ్యయానికి మించకుండా కొనసాగించటానికి ప్రభుత్వం అనుమతించింది. ఈపథకం వరంగల్లు, మెదక్ డివిజనులకు చెందింది.

ఢాకాలో సుడిగాలి,వర్షం

ఢాకా, ఏప్రిల్ 13

నిన్న పాయింత్రం ఢాకా నగరంలోను, నగర సమీప ప్రాంతాలలోను 70 మైళ్ళవేగంతో వీచిన సుడిగాలి వల్ల అనేక వృక్షాలు వ్రేళ్ళతోసహా పెల్లగిలి పడిపోయాయి; కొన్నిగంటల పాటు టెలికమ్యూనికేషన్లు విద్యుచ్ఛక్తి సప్లయి నిలిచిపోయాయి. ఈ సుడిగాలితోపాటు పెద్ద వర్షం కూడా కురిసింది. దీనితో గత మూడు దినాలుగా మాడ్చివేస్తున్న ఎండ వేడిమి 16డిగ్రీలు తగ్గింది.

ఈ సుడిగాలి, వర్షం కారణంగా ఢాకాలో చాలా ఇళ్ళు పడిపోయాయి, కొన్నిటికప్పులు ఎగిరిపోయాయి.

ప్రిస్ట్రైనింగ్ కోర్సు అభ్యర్థుల ఎన్నిక

హైదరాబాద్, ఏప్రిల్ 13

ఉస్మానియా విశ్వ విద్యాలయంలో నిర్వహింప బడనున్న ప్రీ స్ట్రైనింగ్ కోర్సుకి ఆంధ్ర, ఉస్మానియా, శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయాల నుంచి అభ్యర్థులను ఇంటర్వ్యూ, పరీక్ష చేసి ఎన్నిక చేయడానికి గాను ప్రీస్ట్రైనింగ్, మెడికల్ కమిటీలు ఏర్పాటు చేయబడినవని ఉస్మానియా విశ్వ విద్యాలయం పాయుధ దళాల ప్రీస్ట్రైనింగ్ కోర్సు డైరెక్టర్ తెలుపుతున్నారు. ఈక్రింద ఇవ్వబడిన కార్యక్రమంప్రకారం యీ కమిటీలవారు సమావేశమై అభ్యర్థులను ఇంటర్వ్యూ, పరీక్ష చేసి ఎన్నిక చేస్తారు.

1. నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాలకు చెందిన అభ్యర్థులకు తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం కళాశాలలో 1960 ఏప్రిల్ 18 వ తేదీ సోమవారంనాడు. 2. అనంతపురం, కర్నూలు జిల్లాల అభ్యర్థులకు అనంతపురంలోని ప్రభుత్వఆర్ట్స్ కళాశాలలో 1960 ఏప్రిల్ 20 వ తేదీ బుధవారం నాడు, 3. గుంటూరు కృష్ణా జిల్లాల అభ్యర్థులకు గుంటూరులోని ఏ. సి. కళాశాలలో 1960 ఏప్రిల్ 22. వ తేదీ శుక్రవారంనాడు, 4. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల అభ్యర్థులకు కాకినాడలోని వి. ఆర్. కళాశాలలో 1960 ఏప్రిల్ 25 వ తేదీ సోమవారము నాడు, 5. విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాల అభ్యర్థులకు వాల్తేరులోని విశ్వ విద్యాలయం కళాశాలలో 1960 ఏప్రిల్ 26వ తేదీ మంగళవారము నాడు, 6. తెలంగాణా ప్రాంతంలోని జిల్లాలకు చెందిన అభ్యర్థుల కొరకు హైదరాబాదులోని నిజాంకళాశాలలో 1960 ఏప్రిల్ 29 వ తేదీ శుక్రవారం నాడు.

ఈఅన్నిరోజుల్లోకూడా ఇంటర్వ్యూలు ఉదయం 10 గం॥ సా. 5 గంటలమధ్య జరుగుతాయి.

కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు పెట్టుకొన్న అభ్యర్థులు ఇంటర్వ్యూకు సొంత ఖర్చుపై హాజరు అవవలెను.

.....

ఏకాదశ రాఘవ నాటక మహోత్సవములు

విజయవనగరం, ఏప్రిల్ 18

విజయవనగరం హస్టల్ కోలులో ఏప్రిల్ 16 నుండి 19 వరకు జరుగనున్న ఏకాదశ రాఘవ నాటక మహోత్సవాల్ని శ్రీ నీలంరాజు వెంకట శేషయ్య (ఆంధ్రప్రభ సంపాదకులు) ప్రారంభిస్తారు 19 వ తేదిన ప్రఖ్యాత వీణావిదులు శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావుకు శ్రీ ఆర్. వి. రామకృష్ణరాజు ఎం.ఎల్.ఏ. (ఆంధ్ర ప్రదేశ్ సంగీత నాటక అకాడెమీ అధ్యక్షులు) అధ్యక్షతన సత్కారం జరుగుతుంది.

కార్యక్రమ సం॥ వైశాఖి ౫॥ తదియ పా 6-8 విశాఖ ప 11-38 ప 8-15 మొ॥ 4-43 వరకు (శాలివాహన శకము: 25-1-1882) 1960 ఏప్రిల్ 14 గురువారము

"విగుము తలవేటి రిపు మూపున మోకాలు వలయు సమయమున గని కొని ప్రక్కన గడప శిలాస్థలి వైచిన చాటున నేర్పు మెఱయ దెఱుచుట యొప్పున్."

-భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 3280

1960 ఏప్రిల్ 14

గురువారము

మన రాష్ట్రములో పారిశ్రామికాభివృద్ధి

ఈసారి బడ్జెటుసమావేశములో మన రాష్ట్రమున పరిశ్రమలను అభివృద్ధి చేయవలసిన ఆవశ్యకతను గూర్చి శాసన సభ్యులు తమ ప్రసంగాలయందు ప్రత్యేకముగా ఉద్ఘాటించియున్నారు. పరిశ్రమల మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి గారు తమ సమాధానములో యీ ఆవశ్యకతను అంగీకరించియున్నారు. ఈవారము మంత్రిగారు క్రొత్తఢిల్లీకి వెళ్ళి కేంద్రప్రభుత్వ పరిశ్రమల మంత్రి గారితో సంప్రదింపులు జరిపి వచ్చినారు. తదనంతరమువారు పత్రికా విలేఖరులతో మాట్లాడుచు చెప్పిన సంగతులు గమనించదగియున్నవి.

మంత్రిగారు వెల్లడిచేసిన అభిప్రాయాల ప్రకారముబోధన్‌లో న్యూస్‌ప్రింటు ఫ్యాక్టరీ స్థాపితము కాగల అవకాశాలు లేవని తెలియుచున్నది. ఇందుకు బదులుగా అక్కడ సాధారణమైన కాగితపు మిల్లు నొకదానిని నెలకొల్పుట జరుగగలదని తెలియుచున్నది. చాలకాలమునుండి బోధన్‌లో న్యూస్‌ప్రింటు ఫ్యాక్టరీ స్థాపననుగూర్చి ప్రభుత్వ ప్రకటనలు జరుగుచున్నవి. అయినప్పటికిని యిప్పటివరకు, యీ విషయమై తగిన యేర్పాటులు జరుగలేదు; ప్రస్తుత ప్రకటన ప్రకారము సాధారణమైన కాగితపు మిల్లు స్థాపన నిశ్చయము త్వరలో అమలు చేయబడగలదని ఆశించుచున్నాము. ఈ సందర్భమున మంత్రిగారు మరికొన్ని పరిశ్రమల స్థాపన విషయమై గూడ తమ ప్రకటనలో తెలిపియున్నారు.

మన రాష్ట్రములో ఉక్కు ఫ్యాక్టరీ స్థాపన అవకాశాలను పరిశీలించుటకొరకు జర్మన్ నిపుణులు ఖమ్మం, కొత్తగూడెం ప్రాంతాలలో పర్యటించగలరని మంత్రిగారు తెలిపినారు. ఈ ప్రాంతములో ముడి యినుము లభించగల అవకాశాలు గలవని తెలియుచున్నది. దీనిని ప్రభుత్వ రంగములో నెలకొల్పుటకు నిశ్చయించనైనదనియు, అధిక సంఖ్య వాటాలు ప్రభుత్వము తీసికొని, మిగిలిన వానిని పాగి [illegible] ప్రజలకు వేత్తల కీయగలమని మంత్రిగారు తెలిపినారు. నగర్‌లో ఔషధాల ఫ్యాక్టరీ స్థాపనదానిని రెండవ పంచవర్ష ప్రణాళికలోనే నెలకొల్పుట జరుగగలదని మంత్రిగారు వెల్లడి చేసినారు. క్రొత్తగూడెములో స్థాపి పిదలపిన యెరువుల ఫ్యాక్టరీకి డైరెక్టర్లని యామకము యీ నెలాఖరులోగానే చేయగలమని మంత్రిగారు తెలిపినారు. ప్రాగా టూల్సుఫ్యాక్టరీ విస్తరణ పథకమును అమలుచేయుటకు రెండు కోట్ల రూపాయలు ఖర్చు చేయుట జరుగగలదని మంత్రిగారు వెల్లడిచేసినారు. ఈ విధముగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పరిశ్రమల అభివృద్ధినిగూర్చి శ్రద్ధ తీసికొనుట ముదావహము.

ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల అభివృద్ధి అవకాశాలను గూర్చి సమగ్ర పరిశీలన జరుగవలసిన ఆవశ్యకతకలదు. కేంద్ర ప్రభుత్వము మన రాష్ట్రములోని పరిశ్రమల అభివృద్ధి అవకాశాలనుగూర్చి ఒక బ్లూ ప్రింటు తయారు చేయించవలె నని సూచించిన దనియు, యిందు కొరకు ముగ్గురు నిపుణులతో కూడిన ఒక సంఘమును నియమించగలమనియు, యిదిశాశ్వత సంఘముగా పని చేయగలదనియు, వారికి వేతనాలు కూడ యీయబడునని యు మంత్రిగారు తెలియజేసినారు. ఈ సంఘము సత్వరముగా నియమింపబడ గలదని ఆశించుచున్నాము. పూర్వపు హైద్రాబాదు రాష్ట్రమున ప్రత్యేకముగా యిందుకొరకు ఒక ఇండస్ట్రియల్ యింజనీయర్ ఉండి ప్రభుత్వానికి తగు సలహాలను యిచ్చుచుండెడివారు. ప్రస్తుతము అటువంటి పదవి ఉన్నట్లు కానరాదు. ఈముగ్గురు నిపుణులలో ఒకరుఇండస్ట్రియల్ ఇంజనీయరుగా నుండుట మిక్కిలి అవసరము. ఇందువలన రాష్ట్రములో పరిశ్రమల స్థాపనావకాశాలను సమగ్రముగా పరిశీలించి వాని యేర్పాటును గూర్చి కేంద్ర ప్రభుత్వానికి తెలియజేసి, అవసరమైన యేర్పాటులు జేయుటకు మంచి అవకాశము కలుగగలదు. మంత్రిగారి శ్రద్ధఫలితముగా ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక చరిత్రలో నొక నూతనాధ్యాయము ప్రారంభము కాగలదని ఆశించుచున్నాము.

.....

పాకిస్తాన్‌కు అమెరికన్ ఆహార వ్యవసాయ సరుకులు

కరాచీ, ఏప్రిల్ 18

ఒక మిలియన్ టన్నుల అమెరికన్ గోధుమ మరియు గోధుమఉత్పత్తులు, ప్రత్తి, పొగాకు, ప్రత్తిగింజలనూ వెలాంటి ఇతరపరుకుల 88.1 మిలియన్ డాలర్ల విలువమేరకు పాకిస్తాన్ దిగుమతి చేసుకొంటున్నది. వీని ఖరీదు పాకిస్తాన్ తన రూపాయలలో చెల్లించగలదు. అంటే వీని విలువ పాకిస్తాన్ రూపాయలలో 44 కోట్లు. ఈ పంద రృంగాపాకిస్తాన్-యునైటెడ్ స్టేట్సుల మధ్య రెండు ఒప్పందాలు చేసుకొనబడినవి.

రాజేంద్రనగర్ సమితి ఉపాధ్యాయ సంఘం

రాజేంద్రనగర్, ఏప్రిల్ 18

రాజేంద్రనగర్ సర్వసభ్య సమావేశం ఏప్రిల్ 10న గండిపేటలో జరిగినది. ఇదే రోజున ప్రభుత్వోపాధ్యాయ సంఘ కేంద్ర కార్యనిర్వాహక సమితి సమావేశము రాజేంద్రనగర్‌లో జరిగింది. స్థానిక వాణిజ్య ప్రముఖులు సర్‌పంచ్ శ్రీ యం. గండప్ప, ఉపాధ్యాయ ప్రతినిధులకు హేరాపటులు చేసిరి. బహిరంగసభలో కేంద్ర ఉపాధ్యాయసంఘ అధ్యక్షులు శ్రీ తి ముత్తారెడ్డి శ్రీ వి. పి. రామచారి ఉపాధ్యాయసంఘ పటిష్ఠతకు నిర్మాణ కార్యక్రమములకు సూచన లిచ్చిరి. ఉపన్యసించిరి.

కాంగ్రెసు పతాకరక్షణకై ప్రాణత్యాగం

తంగడంచలో కమ్యూనిస్టులచే హత్యకావించబడిన తెలుగు నాగన్నకు జోహార్లు

కర్నూలు, ఏప్రిల్ 13

"శాంతి భద్రతలను భగ్నపరిచే ఏ వ్యక్తినైనా ప్రభుత్వము సహించదు" అని జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నివర్తి వెంకట సుబ్బయ్య నంది కొట్కూరు తాలూకా తంగడంచ గ్రామంలో గత 9న కాంగ్రెసు వాది తెలుగు నాగన్న హత్య సందర్భంలో ఏర్పాటుచేసిననిరసనసభలో తెలిపారు.

ఈ సభకు జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ మస్తాన్‌రు సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. ప్రారంభంలో గ్రామంలో కాంగ్రెసు పతాకాలతో, నినాదాలతో ఊరేగింపు జరిగిన తరువాత నాగన్నను హత్యచేసిన స్థలంలో కాంగ్రెసు జండా ప్రతిష్ఠాపన చేశారు. సభకు చుట్టుప్రక్కల గ్రామాల నుండి వందలాది ప్రజలు పాల్గొన్నారు. చాలమంది కమ్యూనిస్టుల దౌర్జన్యము పట్ల తమ తీవ్రనిరసనను తెలిపారు.

జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ కె. విజయ భాస్కరరెడ్డి సభను ప్రారంభిస్తూ గ్రామంలో నాగన్న అనేవ్యక్తి కాంగ్రెసు పతాకముకోసం తన ప్రాణాలను అర్పించినందుకు సానుభూతి ప్రకటిస్తూ, కాంగ్రెసు పార్టీని గురించి మాట్లాడారు. తర్వాత సభాధ్యక్షులు శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి మాట్లాడుతూ నంది కొట్కూరు తాలూకాలో తెలుగోడు; తంగడంచ గ్రామాలలోనే కమ్యూనిస్టు పార్టీ కలదు. 1952 లో కమ్యూనిస్టు అభ్యర్థి గెలుపొందినాడు, కాని 1955 లో కాంగ్రెసు గెలుపొందినది. మరి ఎలాగైనా దౌర్జన్య చర్యలతో కమ్యూనిస్టు పార్టీ బలపరుచుకోవాలనిచేస్తున్న చర్యలని తెలిపారు.

శ్రీ కోడి నరసింహులు కమ్యూనిస్టులు త్యాగంకంటె అఘాయిత్యం ఎక్కువ చేస్తారని మాట్లాడారు.

శ్రీ పాలాది రామయ్య, శ్రీ వి. గిడ్డయ్య, యన్. వి. లింగం, యస్. రఘురామిరెడ్డి, బసిరెడ్డి యింకా తదితరులు కమ్యూనిస్టుల దౌర్జన్యాలను గురించి విమర్శిస్తూ విశదీకరించారు.

తంగడంచ గ్రామంలో 15 వందల జనభా గలదు. హత్య జరిగినప్పటి నుండి సాక్ష్యం పలికిన వారిని శిక్షిస్తామని కమ్యూనిస్టు పార్టీ బెదిరిస్తున్నదని జిల్లా కాంగ్రెసు నాయకులకు అక్కడి ప్రజలు తెల్పుకున్నారు.

హత్యా సంఘటన వివరాలు

తంగడంచ గ్రామంలో తెలుగు సంవత్సరాది మరుసటి రోజున సుంకులమ్మ జాతరకోసం కొంతమంది ప్రజలు కాంగ్రెసు పతాకాలతో అలంకరించుకొని ఊరేగింపుగా వెళ్ళుచుండగా అక్కడి కమ్యూనిస్టులువచ్చి ముందుగా తప్పెటలు వాయిస్తున్న వారిని బెదిరించి, కాంగ్రెసు పతాకాలను తీసివేయాలని హెచ్చరించగా శ్రీ తెలుగు అనకాల నాగన్న అడ్డుగా వానిని చంపివేశారు. పతాక ప్రతిష్ఠకోసం ఆత్మబలిదానం చేశాడని మరికొందరు కాంగ్రెసు సానుభూతిపరులు రాగానే వారిని కూడా కొట్టారు. అందులో నలుగురు ప్రస్తుతము నందికొట్కూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. దెబ్బతగిలిన వారు శ్రీయుతులు పుసేనయ్య, అబ్రహాం, సుంకన్న, పంజన్న, లింగన్న, వెంచన్న, గొల్ల చిన్న కేశన్న, కొండారెడ్డి, మాల నాగన్న, నాగభూషి, పక్కీరయ్య, రాముడు. ఈ సమాచారం తెలిసిన వెంటనే డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు శ్రీ కె. మాధవరావు, సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ మల్లిరెడ్డి స్వయంగా వెళ్ళి శాంతి భద్రతలను చూస్తూన్నారు. ప్రత్యేక పోలీసు దళమును పెట్టారు.

గత 1948నుండి తంగడంచ గ్రామములో కమ్యూనిస్టు పార్టీ తప్ప మరే పార్టీ లేదు కమ్యూనిస్టుల దౌర్జన్యాలకు భయపడి రైతులు, యింకా తదితరులు కూడా మరో పార్టీని స్థాపించలేకపోయారు. కాని ఒక సంవత్సరం క్రితం వారిలో ముసలం బయలుదేరి తెలుగు నాగన్న అనే వ్యక్తి బయటకు వచ్చి గత పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెసు పార్టీ పేరుతో వారికి పోటీయింపాడు. వారిలోఒకడుగావుండి, వారి కుట్రలను మోసాలను బయటపెట్టుచున్నాడనే కోపంతో ఎలాగైనా పంపాలనే ఉద్దేశ్యం కమ్యూనిస్టులకు వుండేదట.

ఆంగ్లర్స్ అసోసియేషన్

హైదరాబాద్, ఏప్రిల్ 18

సరదాకొరకు గాలాలతో చేపలు పట్టేవారు తమ పేర్లను పూర్తి విలాసములతో సహా ఉస్మాన్‌గంజ్‌లోనివర్తకుడు శ్రీ హిఫాజత్ హుసేన్‌కు పంపవలసినదిగా కోరబడుచున్నది. ఆంధ్రప్రదేశ్ ఆంగ్లర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం త్వరలోనే విలువబడునని కూడ ప్రకటింపబడినది.

కాంగ్రెసు సిటి సివిక్ బోర్డు

వచ్చే మున్సిపల్ ఎన్నికలదృష్ట్యా ఏర్పాటు

హైదరాబాద్, ఏప్రిల్ 13

జూన్ 26న జరగబోయే హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషను ఎన్నికలకు సన్నాహముగా కాంగ్రెసు అభ్యర్థుల ఎన్నికకొరకు దరఖాస్తులతో సిటీసివిక్ బోర్డును నామినేటు చేయుటకు నగర కాంగ్రెసు కమిటి దాని అధ్యక్షుడు శ్రీ రామదేవుకు అధికారమిచ్చినది.

ఈ బోర్డులో ప్రస్తుతము సభ్యులు గురుగురు సభ్యులు ఉంటారు.

కార్మిక మహిళా విభాగాలు

ఏర్పాటుకు నగర కాంగ్రెసు కమిటీ నిర్ణయం

హైదరాబాదు, ఏప్రిల్ 18

హైదరాబాదు నగర కాంగ్రెసు కమిటీ కార్మిక విభాగాన్ని ఏర్పరచదలుస్తున్నది. ఇందుకు గాను నగరంలోని కార్మిక నాయకుల సమావేశాన్ని జరిపినది. వీనికి శ్రీ వి. బి. రాజు, వి. రామదేవు, [illegible]య్య గుప్త ఎం.ఎల్.ఏ., టి. అంజయ్య ఎం.ఎల్.ఏ., జి. వెంకటస్వామి ఎం.ఎల్.ఏ., జి. సంజీవరెడ్డి తదితరులు హాజరయినారు. ఈ సమావేశంలో ఏడుమంది సభ్యులతో ఒక కమిటి ఈ విభాగాన్ని ఏర్పరచుటకు నియమింపబడినది. వీనికి శ్రీ వి. రామదేవు చైర్మెన్, శ్రీమతి సుశీలా దేవివర్మ కన్వీనరుగా నగర కాంగ్రెసుకమిటి ఒక మహిళా విభాగాన్ని ఏర్పరచినది.

జాతీయ క్రీడల సంస్థ స్థాపన

అఖిలభారత క్రీడామండలి నిర్ణయాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13

జాతీయ క్రీడలసంస్థ-కేంద్ర శిక్షణ సంస్థను పాటియాలాలో నెలకొల్పవలసినదిగా అఖిలభారత క్రీడల మండలి మొన్న ఇక్కడ పాటియాలా మహారాజా అధ్యక్షతన సమావేశమై నిర్ణయించింది

శ్రీమతి రాజకుమారి అమృత్ కౌర్‌ను ఈమండలిఉపాధ్యక్షురాలుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు భారత దేశంలో యిటీవల వియత్‌నామ్ జట్టుకూ, భారతీయ జట్టుకూ జరిగిన టేబుల్ టెన్నిసు పోటీలో భారతీయ జట్టు గెల్చినందుకు ఆ జట్టును అభినందిస్తూ ఒక తీర్మానం చేశారు. అఖిలభారత కుస్తీసంఘం-పేరు మార్చులను-ఆమోదించారు. క్రీడల పరికరాలు కొనడానికి ధన సహాయాన్ని అర్థిస్తూ ఆంధ్రప్రదేశ్, కేరళరాష్ట్రాల క్రీడా మండళ్ళు పంపిన దరఖాస్తుల పరిశీలనకు శ్రీమతి రాజకుమారి అమృత్ కౌర్, శ్రీ ఎం. ఎస్. కపూరులతో ఒక సంఘాన్ని నెలకొల్పారు. టెన్నిస్ ఆటలో శిక్షణ యివ్వడానికి అఖిల భారత టెన్నిసు అసోసియేషన్ సమర్పించిన పథకాన్ని యీ మండలి ఆమోదించలేదు. రాజకుమారి శిక్షణ పథకంతో సమన్వయపరచి ఒక పథకాన్ని రూపొందించాలని వారికి సూచించారు. అఖిల భారత టెన్నిసు సంఘానికి 1960లో అయ్యే ఖర్చులో నూటికి 75 వంతులు ధనం, మరో 5,000 రూపాయిల గ్రాంటు యివ్వడానికినిర్ణయించారు.

ఈసంవత్సరం ఆగస్టు-సెప్టెంబరులో రోమ్‌లో జరుగనున్న ఒలింపిక్ పోటీలకు భారతీయ జట్టును పంపే విషయంలో భారత జాతీయ రైఫుల్ అసోసియేషన్‌నుంచి న్యాయమనితోస్తే యిద్దరు ప్రతినిధులను చేర్చడానికి గ్రాంటును సిఫార్సు చేయాలని సూచించారు. ఈ సంవత్సరం మే, జూన్ నెలలలో కొన్ని శిక్షణ శిబిరాలను నిర్వహించడానికి రాజస్థాన్ రాష్ట్ర క్రీడల మండలి ప్రతిపాదనను యీ మండలి సూత్రప్రాయంగా అంగీకరించింది.

దాద్రానాగర్ హవేలీల వివాదంపై తీర్పు

పోర్చుగల్‌కు భారత భూభాగంగుండా సైన్యాన్ని పంపేహక్కులేదని హేగ్ న్యాయస్థానం

హేగ్, ఏప్రిల్ 18

పోర్చుగల్ తన లంకలకు భారత భూభాగంగుండా వెళ్లుటకు హక్కుకలదని భారత ప్రభుత్వంపై అంతర్జాతీయ న్యాయస్థానంలో చేసుకొన్న ఫిర్యాదు కొట్టివేయబడినది. భారత భూభాగంగుండా ప్రయివేటు వ్యక్తుల పంపవచ్చు గాని సాయుధ దళాలను పంపుటకు పోర్చుగల్‌కు హక్కులేదని కోర్టు ఇచ్చిన తీర్పులో స్పష్టీకరింపబడినది.

ప్రయివేటు వ్యక్తుల రాకపోకలకు భారత ప్రభుత్వం అభ్యంతరం చెప్పలేదని న్యాయస్థానం అభిప్రాయమిచ్చినది. భారత భూభాగంగుండా తన లంకలగు దాద్రానగర్ హవేలీలకు వెళ్ళుటకు తనకు హక్కుగలదని పోర్చుగల్ ప్రభుత్వం క్లెయిముచేస్తూ అంతర్జాతీయ న్యాయస్థానానికి ఫిర్యాదు చేసుకొన్న విషయం పత్రికా పాఠకులకు విదితమే. 1954లో ఈ రెండు లంకలలోని ప్రజలు 4 వేల మంది పోర్చుగల్ ప్రభుత్వంపై తిరుగుబాటుచేసి స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకొన్నారు. 1955లో పోర్చుగల్ ఈ వివాదంపై హేగ్ కోర్టుకుఎక్కి భారత దేశం నగ అంతర్జాతీయ ఒప్పందానికి భంగాన్ని ఆపాదించినదని పేర్కొంటూ వలసినదిగా కోరినది.

యు.పి. కి పొరుగు రాష్ట్రాలతో సరిహద్దు వివాదాలు

లక్నో, ఏప్రిల్ 18

యు.పి. డిప్యూటి రెవెన్యూమంత్రి మహావీర్ ప్రసాద్ శుక్లా విధానపరిషత్తులో మాట్లాడుతూ నిన్న బిహార్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, మధ్య ప్రదేశ్‌లతో యు.పి. కి సరిహద్దు వివాదాలుకలవని [illegible] వీనిస్వరూపం ఇంకా పూర్తిగా [illegible] కాలేదు కావున [illegible] రాష్ట్రాలప్రాంతం మరోదానికి [illegible] లలో ఇప్పుడే తెప్పించలేదన్నారు.

ఢిల్లీ చర్చలకై చౌఎన్‌లై ప్రయాణం

రెండున్నర వారాల పర్యటన ప్రారంభం

పెకింగ్, ఏప్రిల్ 18

భారత ప్రధాని శ్రీ నెహ్రూతో సరిహద్దు వివాదాలపై చర్చలనిమిత్తం చైనా ప్రధాని చౌఎన్‌లై యీ వేళ విమానంలో రెండున్నర వారాల పర్యటనపై బయలుదేరాడు. ఆయనవెంట విదేశాంగ మంత్రి చెన్ యి, మరి 80 మంది అధికారులు ఉన్నారు. చైనా ఉన్నతాధికారులు, నాయకులు వీరికి వీడ్కోలిచ్చారు.

చౌఎన్‌లై, చెన్‌యీలు మరో ఆర్గురు అధికారులతోపాటు రష్యా నిర్మించిన ఇల్యూషిన్ విమానంలో ప్రయాణమయ్యారు. మిగిలినవారు వీరికన్న ముందుగానే బయలుదేరారని తెలుస్తున్నది. చౌఎన్‌లై బృందం ఈ రాత్రి దక్షిణ చైనాలోని కున్‌మింగ్‌లో ఆగి రేపు రంగూన్ వెళ్ళుతుంది.

ఢిల్లీలో చర్చల అనంతరం నేపాల్ కూడా పర్యటించి చౌఎన్‌లై తిరుగు ప్రయాణంలో కాంబోడియా, ఉత్తర వీత్నాంలకుకూడా వెళ్ళుతాడని అనుకుంటున్నారు.

విమానాశ్రయంవద్ద అందరితో కరచాలనంచేస్తూ చౌఎన్‌లై ఇండియన్ ఛార్జుడి అఫేర్స్ శ్రీ కె. కవనంపిళ్ళై వద్దకు వచ్చినప్పుడు కాస్తఆగి రెండు చేతులతో ఆయన చేతిని పట్టుకొని కొద్ది కరచాలనం చేశాడు.

శర్కి తాలూకా గీత పారిశ్రామికుల మహాసభ

హైదరాబాద్, ఏప్రిల్ 18

శర్కి తాలూకా గీత పారిశ్రామికుల శ్రీ యం. నరసింహదాసు అధ్యక్షతన అంబర్‌పేటలో సమావేశమైరిడా, విఠల్ రావు రాజకీయముగా గీత పారిశ్రామికులు ముందుకురావాలని కోరారు. శ్రీ సత్యనారాయణ గ్రామ్రామాన గీతపారిశ్రామిక సంఘాలు నెలకొల్పవలయునని అన్నారు. శ్రీ యం. నరసయానంద్ (ప్రధాన కార్యదర్శి), అధ్యక్షుడి బకాయాలు వసూలు చేయుటలో ప్రభుత్వం వారి సహకారం విధానాన్ని విమర్శించారు. గిర్దావర్ వ్యవస్థ రద్దుపరిచి పర్యాటు చేయబడినది.

అణువిద్యుత్ కర్మాగారం ద్వారా 3 లక్షల కిలోవాట్ల విద్యుత్తు

1965 లో ఉత్పత్తి ప్రారంభమయ్యేందుకు సత్వరచర్యలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13

దేశంలో అపారంగా లభ్యంఅయే థోరియంను వినియోగించి విద్యుత్తును ఉత్పత్తి చేయగల రియాక్టర్లను రూపొందించాలని అణుశక్తి కమీషను ఉద్దేశిస్తున్నది. ఇండియాలో చౌకగా విస్తారంగా విద్యుత్తును ఉత్పత్తిచేయ గలగాలంటే, అణుశక్తిఅభివృద్ధి కార్యక్రమానికి థోరియంను వినియోగించుకోక తప్పదు.

భారతదేశానికి తగిన అణుశక్తి కార్యక్రమాన్ని రూపొందించడానికై అణుశక్తి కమీషను చేస్తున్న సన్నాహాలను అణుశక్తిడిపార్టుమెంటుతాలూకు 1959-60వ సంవత్సరపు వార్షిక నివేదిక వివరిస్తున్నది. అణుశక్తి ఉత్పత్తికి అనగా సరమయిన ముడిసరుకు తయారీకి అణుశక్తిని వ్యవసాయ, వైద్య, జీవశాస్త్ర, పారిశ్రామిక రంగాలలో సద్వినియోగపరచడానికి జరుగుతున్న కృషిని కూడా నివేదికలో ప్రస్తావించారు. బొంబాయి, అహమ్మదాబాదులమధ్య నెలకొల్పరలచినమొదటి అణువిద్యుత్కర్మాగారానికి సంబంధించిన సన్నాహాలు చురుకుగా సాగుతున్నాయనీ, యంత్రాల పరఫరాను గురించిన కాంట్రాక్టు వచ్చే సంవత్సరం ఆరంభంలో నికరవరచ బడుతుందనీ నివేదికలో పేర్కొనబడింది.

ఈ అణువిద్యుత్కర్మాగారం 1965 లో విద్యుత్తును ఉత్పత్తిచేయడం ప్రారంభిస్తుంది. ఇక్కడ 800,000 కిలోవాట్ల విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది. ఒక్కొక్కటి 150,000 కిలో వాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేయగల రియాక్టర్లను రెంటిని ఈ కర్మాగారములో నెలకొల్పుతారు కర్మాగారానికి కావలసిన యురేనియంనుసరఫరా చేయగలందులకయి జిహారులో ఒక యురేనియం గనిని త్రవ్వడానికి చర్యలు తీసుకోబడ్డాయి. ముడియురేనియంనుప్రాసెస్ చేసి శుద్ధి చేసిన యురేనియంను తయారు చేయగలందులకయి గనినద్ద ఒక కర్మాగారాన్ని నెలకొల్పుతారు. 10 లక్షల రూపాయిలవరకు 800 అణువిద్యుత్పరికరాలు 1959లో ఉత్పత్తి అయాయి. జరుగుతున్న సంవత్సరాంతంలోగా వీటిఉత్పత్తి 2000కు పెరుగుతుందని అనుకుంటున్నారు.

ఇంకో ఆరునెలలలోగా ఇండియాలో పాత రియాక్టర్లతోసహా పరిశోధనకు అనువయిన రియాక్టర్లు మొత్తం మూడు పనిచేయడం ఆరంభిస్తాయి. అప్సర అనే రియాక్టరులో రేడియో ఐసోటోపులు విరివిగా తయారవుతున్నాయి. దేశానికి అవసరమయిన ముఖ్యమయిన ఐసోటోపులన్నిటినీ అణుశక్తి కమిషను సరఫరా చేయగలుగుతోంది. వైద్యానికి అవసరమయిన ఐసోటోపులుట్రాంబేలోనిరుడుప్రథమ పర్యాయంగా ఉత్పత్తి అయినాయి. త్వరలోనే ఐసోటోపులను విదేశాలకు కూడా ఎగుమతిచేయడానికి వీలుఅవుతుంది. అణుశక్తి ప్రసారంవల్ల ఆరోగ్యానికి భంగం కలుగకుండాఅణుశక్తి చట్టాన్ని తగువిధంగా సవరించడం జరుగుతుంది.

అణువిజ్ఞానంలో పరిశోధననిమిత్తం కమిషను అనేక విశ్వవిద్యాలయాలకు వైజ్ఞానిక సంస్థలకు గతంలో వలెనే నిరుడుకూడా ఆర్థిక సహాయం చేసింది. ఇలాంటి 19 కేంద్రాలకు మొత్తము రూ. 18 లక్షలు ధనసహాయం చేయడం జరిగింది. కమిషను స్వదేశంలో సాంకేతిక విద్యను అభ్యసించే నిమిత్తం సుమారు 120 విద్యార్థి వేతనాలు కూడా ఇస్తోంది.

భారతదేశములో అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు వినియోగించడముతో ఇతోధికంగా అన్యోన్య సహకారాన్ని నెలకొల్పే నిమిత్తం రష్యానుంచి అమెరికానుంచి ఇండియాకు ప్రతినిధి వర్గాలువచ్చి, అణుశక్తి కమిషనుతో సంప్రదింపులు జరిపాయి,

.....

అహ్మదాబాద్‌కు గుజరాత్ రాష్ట్ర రికార్డుల తరలింపు

అహ్మదాబాద్, ఏప్రిల్ 18

మే నెల మొదటి తేదీనుండి పర్వదే గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వ రికార్డులన్న

పోయిన యౌవనము



మరిలు ఆరోగ్యమును సంపాదించి మళ్ళీ తమ జీవితానందము సుయోగ్యతను సంపాదించుకొనుటకు నేడే సుప్రసిద్ధ డాక్టరు చౌహాన్ గారి తో వెంటనే సంప్రదించండి. డాక్టర్ గారు తమ 40 సంవత్సరాల దివ్యానుభవముతో నిరాశ చెందిన వేలకొలది యువకులకు జీవించ దానికి ఇచ్చుమ,ఉత్సాహాన్ని కలుగ జేశారు. ఈ సువర్ణావకాశమువల్ల లాభముపొందండి. స్త్రీ పురుషులకు ఉన్న గుప్త వ్యాధులను గూడా నమ్మకంగా బాగుచేశారు. సంప్రదింపులకు సమయాలు: ఉ: 8 గం: నుంచి రాత్రి 8 వరకు

కుల్దీప్ మెడికల్ హాల్,
నాంపల్లిచమన్, పబ్లిక్ గార్డెన్ రోడ్
హైద్రాబాదు

కెమెరా రు. 5/- లు
ప్రీమా ప్రైమే



10 సం: గ్యారంటీతో లైన్ విధానముగల ఆకర్షణీయమైన ఫోల్డింగ్ ఇంగ్లీషు కెమెరా రు. 5/- లకు పొందగలరు.

పోస్టేజి రు. 1-25 గ. పై. అదనము.

గమనిక:- మా కాశ్మీర్ సెటు ప్రచారము కొరకు ఈ స్కీము యొక్క ఉద్దేశము మీకు నచ్చునియెడల, పొమ్ము గ్యారంటీగా వాపసుచేయబడును.

Indian Chamber of Science
Photo Goods Dealers
(G. P. H.)
Jullander- 3.

ఆంధ్రప్రదేశ్ రైళ్ళ డిపార్టుమెంటు

టెండరు నోటీసు

దిగువ నుదహరింపబడిన రైళ్ళకు "అంగీకరింపబడిన తేదీ లగాయతు 31-3-1961" వరకు కావలసిన సరుకులు సప్లయిచేయుటకు సీలుచేయబడిన టెండర్లు సదరు రైళ్ళకు యెదురుగా వ్రాయబడిన తేదీలలోగా ఆయా రైళ్ళ సూపరింటెండెంటులచే అంగీకరింపబడును.

రైలు పేరు	టెండరు అంగీకరించుటకు ఆఖరు తేదీ	కావలసిన సరుకులు
1. సెంట్రల్ రైల్ విశాఖపట్టణం	29-4-60 (ఉదయం 11-30 వరకు)	వివిధ రకముల సూలు
2. సెంట్రల్ రైల్ రాజమండ్రి	2-5-60 (ఉదయం 11-30 వరకు)	
3. సెంట్రల్ రైల్ వరంగల్	4-5-60 (ఉదయం 11-30 వరకు)	ముడి సరుకులు ఇతర స్టోర్లర సామానులు

2. టెండరుఫారములు, మిగిలినవివరములు రైలు సూపరింటెండెంట్ల వద్దనుంచి పొందవచ్చును.

యస్. యం. హాసన్,
రైళ్ళ ఇన స్పెక్టర్ జనరల్.

రేడియో కార్యక్రమం

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసైకిళ్లు)

ఏప్రిల్ 15 శుక్రవారం

ఉ: 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని 7-00 తె-వా, 7-15 లలితా పంచదశి, 7-40 గాంధీ చర్చ, 8-00 అం.వా, 8-15 హిం.వా, 8-30 సుబర్ధ సంగీత్, 8-45 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడ నుండి కిలే), 1-00 (స్త్రీ సంసార్, హిందీ), 1-30 గీత్, భజన్, 1-50 తె.వా, 2-00 హైదరాబాద్ బి వలె, 2-10 ఉ.వా, 2-20 హైదరాబాద్ బి వలె, 2-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 నాటిక (ఉర్దూ), 6-45 ప్రసాద్ గీత్, 7-00 తె-వా, 7-15 గాంధీ చర్చ (హిందీ), 7-30 మద్రాసీ వలె, 8-30 ప్రత్యేక రేడియో వార్తావాహిని, (ఢిల్లీ నుండి కిలే), 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 విజయవాడ వలె, 9-45 బదవ ఆకాశవాణి సాహిత్య సమారోహ్, సమకాలీన తెలుగు వచన, సాహిత్య రీతులు, సింహావలోకనము, 10-00 బదవ ఆకాశవాణి సాహిత్య సమారోహ్లో పాల్గొన్న రచయితల కవితా పఠనము, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

42.02 మీ (7140 కిలోసైకిళ్లు)

ఉ: 6-30 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

30.96 మీ (9720 కిలోసైకిళ్లు)

మ: 12-30 హైదరాబాద్ ఎ వలె, 1-00 కర్ణాటక సంగీత గోష్ఠి, 1-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 లలితా పంచదశి 2-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

60.12 మీ (4990 కిలోసైకిళ్లు)

సా: 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము. విశేషాలేమిటి?

పి.టి.ఓ. కార్యాలయములో అక్రమాలు.

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 13

మహబూబ్‌నగరం జిల్లా పి.టి.ఓ. కార్యాలయం వ్యవహారములు దినదినము విచిత్రంగా తయారగుచున్నవనీ, అనేక బిల్లులు మామూలు గడిచినను మామూళ్ల దగ్గరనే మూలుగుచుంటవనీ మామూళ్ళు చెల్లించనిదే పైకి రావనీ తెలుస్తున్నది. ఒకవేళ బిల్లులు ప్యాసుఅయినప్పటికీ చెక్కులు యిచ్చేవారు మామూళ్ళకొరకు ఇబ్బందులు పెట్టుటనే ఉంటారట. డి టి ఓ. మాత్రం కార్యాలయములో యేమి జరుగుచున్నది లేనిదీ పట్టించుకోరని కూడా అనుకుంటున్నారు.

ఈ కార్యాలయములోని సిబ్బంది సీలు తమ విధి నెరుగక అసభ్యంగా ప్రవర్తించుచున్నట్లు కూడా తెలియుచున్నది. (మా. వి)

వాణిజ్య వ్యాపారాలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్
ఉస్మాన్‌గంజ్- హైద్రాబాదు
ఫోన్ నెం. 4412

హైదరాబాద్, ఏప్రిల్ 13
(పల్లా ఒక్కంటికి 120 పౌండ్లు)

దొడ్డు బి స్య	58-0-0 \ -8-0
నెంబర్ వన్	59-8-0 63-13-0
సాంబ పా:	
కొత్తసాంబర్లు	67-0-0 76-0-0
నూకలు	35-0-0 47-0-0
వరంగల్ సాం. పా:	88-0-0 90-0-0
కందులుపెద్దవి కొ:	51-0-0 54-8-0
కందులుచిన్నవికొ:	45-0-0 48 8-0
మినుములు	52-0-0 54-8-0
పెసగలు	42-0-0 42-4-0
తెల్లం	56-0-0 65-0-0
పెసళ్ళు కొ:	48-0-0 52-0-0
తెల్లజొన్నలు	46-0-0 49-8-0
పచ్చజొన్నలు	39-0-0 43-8-0
మిరపకాయలు	190-0-0 250-0-0
వసువు	95-0-0 99-0-0
ఉల్లిగడ్డ కొ:	9-0-0 11-8-0
చింతపండు కొ:	82-8-0 98-0-0
నల్లవులువలు	86-8-0 87-0-0
తెల్లనువ్వులు	100-0-0 115-0-0
పల్లలు	41-0-0 43-0-0
పెద్ద కందిపప్పు	75-0-0 76-0-0
చిన్న కందిపప్పు	63-0-0 65-0-0
పెసరపప్పు	49-0-0 50-8-0
పెసరపప్పు	68-0-0 71-0-0
మినుప పప్పు	70-0-0 71-0-0
ఆముదాలు	69-8-0 71-4-0
లంకపిండి	46-0-0 47-0-0
ఇలాతికాయ పి:	73-0-0 74-8-0
యెర్రనువ్వులు	99-0-0 102-0-0
యెర్రబొల్బర్లు	52-0-0 58-0-0
(12 శేర్ల బస్తాకు)	
అల్లం	10-0-0 10-8-0
యెల్లిగడ్డ	5-0-0 6-8-0
పల్కుమానె	19-8-0
ఆలుగడ్డ	4-0-0 4-2-0

ఈప్రకారం ఈ రోజు అయినధరలు వ్రాయించినాము గిట్టిన సరకులు పంపవచ్చును. తెప్పించుకో వచ్చును

వెండి బంగారాల ధరలు

సముద్రాలరాఘవులుగారి చంద్రయ్య దుకాణం
హైద్రాబాద్, ఏప్రిల్ 13
సిద్దంబర్ బజార్, ఫోన్ నెం: 4890

బంగారం	188-0-0
ఆభరణ్ ఫిన్స్	188-4-0
సవరను	84.8-0
వెండి తు 00కి	219-8-0
చిల్లర 1 కి	2-8-6

తేయంగల చిన్నపాలు, 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-00 అం.వా, 9-15 విజయవాడ వలె, 9-25 విరామ సంగీతం, 9-30 హైద్రాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1మీ (840 కిలోసైకిళ్లు)

ఉ: 6-30 శుభోదయం, ప్రసార విశేషాలు, 6-35 వాద్య సంగీతం, 6-40 భక్తిరంజని: (హైదరాబాద్ నుండి కిలే), 7-00 తె-వా, 7-15 హైదరాబాద్ వలె, 7-40 గాంధీ చర్చ, గాంధీజీ జీవితగాథలు, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30ప్రసారసమాప్తి.

మ:12-30 కార్మికుల కార్యక్రమం, అనగనగనగండి పద్యాలు, విజ్ఞాన శాస్త్ర విశేషాలు, ప్రసంగము, వై. వంకటేశ్వర్లు, చిత్రసంగీతం, 1-00 బజవాడ వినాయకరావు సోదరి, 1-30 డి వి. పలుగాన్‌కి, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 మద్రాసీ వలె, 8-30 (ఢిల్లీనుండి కిలే, 9-00 అం.వా, 9-15 గుడ్ ఫ్రైడే, ప్రసంగము, 9-25 విరామ సంగీతం, 9-40 భక్తజోతి దీక్షితులు, నాటిక, రచన సిపాయి. లక్ష్మీపతి శాస్త్రి, 9-45 ఆకాశవాణి సాహిత్య సమారోహ్ కార్యక్రమము, 10-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

నగరవార్తలు

ధర్మదాయాల పరిశీలనాసంఘం

హైద్రాబాదు, సికింద్రాబాదు ధర్మదాయాల పరిశీలనాసంఘం వారు 1960 ఏప్రిల్ 9వ తేదీన రాష్ట్రప్రభుత్వ న్యాయశాఖ కార్యదర్శి అధ్యక్షతన సమావేశమైనారు. ఒకనగరాలలోని దేవాలయాల నిర్వహణ, వ్యవహారాలలో కనుగొనబడినలోపాలను, అవకతవకలను తొలగించడానికి కొన్ని సిఫార్సులను చేస్తూ ప్రభుత్వానికి తమ తాత్కాలిక నివేదికను సమర్పించడానికి వీరునిర్ణయించారు. హైద్రాబాదు, సికింద్రాబాదులలోని యీ క్రింది ఏడు దేవాలయాలను యీ సంఘం వారు సందర్శించారు;- శ్రీ హనుమాన్ మందిరం (జీరా) సికింద్రాబాదు, శ్రీ లక్ష్మీనారాయణస్వామి మందిరం అసీర్‌రోడ్డు శ్రీ వరసిద్ధస్వామి దేవాలయం బొగ్గులకుంట. శ్రీ వేణుగోపాలస్వామిమందిరం, ఈసామియా బజారు, శ్రీవాణిమందిరం ఈసామియా బజారు, శ్రీ లక్ష్మీనారాయణ మందిరం, సంగమహల్ గేటు, శ్రీ హనుమాను మందిరం, లిబర్టీ.

పారిశ్రామిక విజ్ఞాన యాత్ర

దక్షిణ మండలంలోని పారిశ్రామిక కేంద్రాలకు రాష్ట్రప్రభుత్వం పారిశ్రామిక విజ్ఞానయాత్రను ఏర్పాటు చేయనున్నది. దీని ప్రకారం మద్రాసు, కోయంబత్తూర్, పోలాపూర్, బెంగుళూరు, మైసూరు మొదలైన ప్రదేశాలను సందర్శించడ మవుతుంది. మే మొదటి వారంలో ఆరంభమై సుమారు రెండువారాలలోపుగా సమాప్తమయ్యేలాగున యీయాత్ర ఏర్పాటుచేయబడుతున్నది. పారిశ్రామిక వేత్తలు యీవిషయంలో ఆసక్తిఉన్న ఇతరులు పూర్తివివరాలకొరకు హైద్రాబాదు-దక్కను చిరాగ్ ఆలీ లేనులోగల పరిశ్రమలు వాణిజ్యశాఖ డైరెక్టరు కార్యాలయంలో పారిశ్రామిక ఎస్టేటు ఇంజనీరు అయిన శ్రీ కె. శ్రీరామమూర్తిని ఏప్రిల్ 25 వ తేదీ వరకు సంప్రదించవచ్చు.

ఆంధ్ర విద్యాలయ హైస్కూలు వార్షికోత్సవం

చిక్కడపల్లిలోని ఆంధ్రవిద్యాలయ హైస్కూలు 5వ వార్షికోత్సవము 8వ తేదీ సాయంత్రము జరుపబడినది. శ్రీ వి. ఆదినారాయణ (విద్యాశాఖ స్పెషల్ ఆఫీసరు) బాలబాలికలకు బహుమతులు పంచిపెట్టిరి. ప్రధానోపాధ్యాయుడు శ్రీ రాజమల్లారెడ్డి నివేదికను చదివిరి. శ్రీ కొండా మాధవరెడ్డి, శ్రీ గుండవోలు వెంకటరావు, శ్రీ శివశంకరశాస్త్రి యింకను పలువురు ప్రముఖులు హాజరైరి.

వేదాంతకవికి పితృవియోగం.

శ్రీ కాళేశ్వరరావు సంతాప ప్రకటన

హైద్రాబాదు, ఏప్రిల్ 13

మహాత్మాగాంధి నాయకత్వము క్రింద జరిగిన స్వతంత్ర పోరాటములో నాతోపాటు పనిచేసి అనేకసార్లు జైళ్లకువెళ్ళిన త్యాగధనులు, మహా పండితుడు శ్రీ వేదాంతం శంభుశాస్త్రి కొవ్వూరులోని తమ స్వగృహంలో మృతిచెందారు. ఆయనమృతిపట్ల తన సంతాపాన్ని వెల్లడిస్తూ సికింద్రాబాద్ శ్రీఅయ్యదేవర కాళేశ్వరరావు ఆయనపూర్వాపరసంపన్నుడైన పండితోత్తముడై కూడా మొదటినుండియు అస్పృశ్యతపాటించక హరిజనోద్ధరణకై పనిచేసిన తీవ్ర సంఘ సంస్కర్తఅనీ తన పండిత ఉద్యోగమును వదలుకొని కాంగ్రెసు యజ్ఞ వాటికలో దుమికి జీవితమును తను దేశ సేవకై సమర్పించి తుదకు ఆరోగ్యముచెడి స్వర్గస్థులైనారనీ వారి కుమార్లిద్దరుకూడ వారితోపాటు జైలుకువెళ్ళి స్వతంత్ర పోరాటములో తీవ్రముగ పాల్గొనినారనీ పేర్కొన్నారు. శ్రీ శంభుశాస్త్రి రెండవ కుమారుడు వేదాంతకవి అని పిలువబడే శ్రీ సుబ్రహ్మణ్య శాస్త్రులు. ఆయన అనేక గ్రంథములను రచించి విశాలాంధ్ర మహిళ కవులలో సర్వస్థానము వహించినవారు. శ్రీ కాళేశ్వరరావు వారి కుటుంబమునకు హృదయపూర్వకమైన సానుభూతిని తెలియజేశారు.

ప్రముఖ కాంగ్రెసు నాయకుడు శ్రీ పి. ఎం. రామయ్య మృతి

కర్నూలు, ఏప్రిల్ 13

కర్నూలుజిల్లా ప్రముఖ కాంగ్రెసు నాయకుడు శ్రీ పి. ఎం రామయ్య గత 6 వ తేదీన రాత్రి మరణించారు వీరు గత నాలుగు మాసాల నుండి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుచుండిరి. వీరి వయస్సు 65 సంవత్సరాలు. చిన్నప్పటి నుండి దేశస్వాతంత్ర్యముకొరకు త్యాగంచేసి, సంసారాన్ని నష్టపరుచుకున్నారు విరి మరణంవల్ల జిల్లా కాంగ్రెసులో తీరని లోటు ఏర్పడినదని ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య, ప్రణాళికా మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి సంతాపం తెలిపారు తర్వాత 7 వ తేదీ సాయంత్రం జిల్లా కాంగ్రెసు కార్యాలయంలో పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పాలాది రామయ్య అధ్యక్షతన సంతాపసభ జరిగింది.

నేడే చూడండి:
రాజశ్రీ ప్రొడక్షన్స్ వారి
దైవబలం
శ్రీ యస్. టి. రామారావు, జమున, రేలంగి.
జగత్ టాకీస్
సైదాబాద్.
(Nima)

ఇంపైన 7 వ వారం
రౌతూ పిక్చర్స్ వారి
నిత్యకల్యాణం పచ్చతోరణం
శ్రీ కృష్ణకుమారి, చలం, గుమ్మడి, కె. వి. యస్. శర్మ, రమణారెడ్డి.
రహత్ మహల్
ముషీరాబాదు.
సెలెక్టు
బొల్లారం.
ఆటలు: 6-00, 9-30 గం:
మార్కండేయ- వరంగల్.
15-4-60
తీరందాజ్ - కరీంనగర్.
— ఉదయశ్రీ పిక్చర్స్ విడుదల.
(Nima)

నేడే చూడండి:
రాజశ్రీ ప్రొడక్షన్స్
శబాష్ రాముడు
యస్. టి. రామారావు, గిరిజ, గుమ్మడి, రేలంగి.
నూర్ మహల్
అంబర్ పేట.
(Nima)

నేటి రాత్రి

రాజేశ్వర్ - సికింద్రాబాదు
ఆటలు: 6-00 9-30 గం:
లక్ష్మి - మిర్యాలగూడ.
ఉదయశ్రీ విడుదల.
(Nima)

నేటి రాత్రి — నేటి రాత్రి
సింధూ ఫిలిమ్స్ వారి
కవికాళిదాస్
(హిందీ)
శ్రీ భారత్‌భూషణ్, నిరూపరాయ్, అనితాగుహ, చటర్జీ, నజ్రూ.
కమల్ — మినర్వా
హైద్రాబాదు. — సికింద్రాబాదు
ఆటలు: 6-30, 9-30 గం:
(Nima) శ్రీబాలాజీ పిక్చర్స్ విడుదల.

26 వ సంయుక్త వారము
శ్రీ ప్రొడక్షన్స్ వారి
శాంతి నివాసం
(తెలుగు)
శ్రీ వాగేశ్వరరావు, రాజసులోచన, రేలంగి, రమణారెడ్డి, వాగయ్య.
రీగల్ — ప్రేమ్ సుందర్ — పూర్ణా
హైద్రాబాదు. నల్గొండ. ఖమ్మం. విశాఖపట్నం
ఆటలు: 6-00 మరియు 9-30. (Nima)

6 వ దిగ్విజయ సంయుక్త వారం !
పుష్పా పిక్చర్సు వారి:
* పహిలీరాత్ *
శ్రీ రాజేంద్రకుమార్, సాహిరాత్ మోడి, నిమ్మీ, సుధా, లలితాపవార్, రెహమాన్,
ప్రభాత్- హైద్రాబాద్.
నేడు 2 ఆటలు: 6-30, 9-30 గం:
(Trupix) — బోధి డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

రేపు మధ్యాహ్నం 3-15 గం॥ గొప్ప ప్రారంభము
విజయా పిక్చర్స్ వారి
మహాలక్ష్మి మహిమ
(తెలుగు) (మత్స్యావతార్)

విరూపరాయ్, మక్‌పాల్ శిశాయ్, ఉల్లాస్, ఎస్. ఎన్. త్రిపాఠి
నృత్య దర్శకత్వం: రాఘవన్ నాయర్.
సంగీత & వ్యాఖ్యాత్వం: ఎస్. ఎన్. త్రిపాఠి. నృత్యములు: జయ & సుధ. పాటలు అండ్ మాటలు: శ్రీ శ్రీ
రాయల్ - హైదరాబాదు, & చిత్రా - సికింద్రాబాదు.
(Trupix) — శ్రీ పి. కాళ్ళకూరి పిక్చర్స్ విడుదల.

PHILLIPS ఫిలిప్స్ సైకిల్

ఫిలిప్స్ సైకిళ్ళు చూడ్డానికి అందంగా ఉంటాయి. తొక్కడానికి అతి మృదువుగా సులభంగా ఉంటాయి. ఉత్సాహవంతులైన యువకుల ఆవశ్యకతలకు తగినట్లుగా ప్రత్యేకం నిర్మించబడిన సైకిళ్లు. అచ్చమైన ఇంపైన తొక్కుతో ఎంత దూరమైనా తక్కువ శ్రమతో తయారైంది.

ప్రపంచమంతటా సుమారు 70 సంవత్సరాల నుంచి ప్రఖ్యాతి పొందుచున్న ఫిలిప్స్ సైకిళ్లు నేడు టి. ఐ. సైకిల్స్ వారి సరికొత్త ఫ్యాక్టరీలో అతి ఖచ్చితంగా నిర్మింపబడుతున్నాయి.

టి. ఐ. సైకిల్స్ ఆఫ్ ఇండియా మద్రాసు

విమర్శ, ఆటంకాలు కమ్యూనిస్టుల నైజం

స్వయంగా సహకరించి జరుగుతున్న అభివృద్ధినుండి లాభంపొందాల్సిందిగా వ్యవసాయమంత్రి శ్రీరామచంద్రారెడ్డి సలహా

ఖమ్మం, ఏప్రిల్ 13

"కమ్యూనిస్టుల కార్యక్రమము మొదటినుంచే జరిగినపనిని విమర్శించడము, జరుగుతున్న పనికి అవాంతరాలు కల్పించయత్నించడంలోనే వుంది. ఈ అలవాటువారికి నైజంగా పరిణమించింది. ఈఅభ్యుదయ నిరోధకమైన అతి ప్రమాదకర అలవాట్లను పూర్తిగా మానుకొని నిర్మాణ కార్యక్రమంలో భాగస్వాములు కావలసిందిగా వారికి సలహాయిస్తున్నాను" అని రాష్ట్రఆహార మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి గత వారాంతాన ఇల్లెందు తాలూకా కామేపల్లి గ్రామములో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ అన్నారు. గ్రామోద్యోగులుఅక్కడక్కడా రైతులను తమకు సంక్రమించిన అధికారాలను పురస్కరించుకొని అనేక ఇబ్బందులపాలుచేస్తున్నారని మాకు వార్త లేన్నో వస్తున్నాయనీవారిని ప్రభుత్వం ఎన్నడూ క్షమించదనీ.స్వధర్మనిర్వహణలో నిజాయితీ సాహిల్యాలుమాత్రమే అక్కరకు వస్తవనీ మంత్రి పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికార్యక్రమాల నిర్వహణకు సంస్థపక్షంగా జిల్లా కాంగ్రెస్, ప్రభుత్వ పక్షంగా జిల్లాపరిషత్ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.

మహాసభను జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీశీలం సిద్దారెడ్డి ప్రారంభించారు. నిర్మాణ కార్యక్రమాలపట్ల ప్రజలు గైకొనవలసిన శ్రద్ధాసక్తులను శ్రీసిద్దారెడ్డి వివరిస్తూ నిర్వి రామకృషి వినా మనలభివృద్ధికి గత్యంతరము లేదన్నారు.

జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ వెంగళ రావు మాట్లాడుతూ జిల్లా ప్రజలుసహకరించి, అభివృద్ధికార్యక్రమాలుపూర్తి చేసినట్లయితే తప్పక ధ్యేయాన్ని చేరుకోగలమనీ, గ్రామస్తులుముందుకువచ్చి ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో తమ వాటాధనం నాలుగవ వంతు భరించిన జిల్లా పరిషత్ మిగతా మూడువంతులు యివ్వగలందులకు సిద్ధంగా వున్నదనీ పరిషత్ ధ్యేయంకూడా వెనుకబడ్డ ప్రాంతాలనూ, ప్రజలను అభివృద్ధి పరచుటయేఅనీ తెలియజేశారు.

తప్పుడు మాటలతో తప్పుడుసిద్ధాంతాల పల్లింపుతో ఎంతమాత్రం సత్ఫలితాలు ఒనగూడవని విచారాలు,నిస్పృహలతో పనివెళ్ళదనీ మనిషికి సర్వదా ప్రగతి శీలమైన ఉత్సాహం, యువ హృదయం వుండటం అవసరమనీ,కృషి ద్వారా అభివృద్ధిని సాధించడమే నేటి మన జీవిత లక్ష్యమనీ శ్రీ వెంగళరావు ఉద్బోధించారు. మన కృషి ఎప్పుడూ మన ఒక్కరికేకాకుండా సోదరప్రజానీకానికి కూడా లాభము కలిగేదిలా వుండాలి. జీవిత సాధారణ సమస్యలకు భిన్నంగా, దూరంగా వుండి మన లేము. మన పల్లెసీమలను స్వయం సమృద్ధి గలిగిన ప్రాంతాలుగా రూపొందించుకోవాలి అని శ్రీరామచంద్రారెడ్డి అన్నారు. సమావేశానికి ఇల్లెందు తాలూకా రైతులు, కూలీలు హరిజనులు మూడువేల మంది వరకూ వచ్చారు.

మంత్రికి పరిచయంచేశారు.

మహాసభను కామేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీయర్రాతిరుపతయ్య అధ్యక్షత వహించారు. మండలకాంగ్రెస్ సంఘము పక్షాన శ్రీరామచంద్రారెడ్డికి సన్మానపత్రం సమర్పించబడింది.

ఆహారమంత్రి శ్రీరామచంద్రారెడ్డి తమ ప్రసంగంలో బాధ్యతాయుతమైన పదవులను కలిగివుండి వాటి నిర్వహణబాధ్యతను శాంతిదారులకుపురమాయించి కర్తవ్య పథంనుండి పూర్తిగా విముఖులై ఇతరుల రక్షణ ఇతరుల త్యాగంపై ఆధారపడి జీవించి అధికారాన్ని చలాయించే పరిపాలకులనుండి నేడురాష్ట్రంవిముక్తి పొందిందనీ నేడుప్రజాస్వామ్య సిద్ధాంతానుగుణ్యంగా రాజ్యాంగాన్ని నిర్మించుకోవడమే కాకుండా పరిపాలనాధికారం ప్రజల హస్తగతం చేయబడిందనీ ప్రజాజీవితంతో వారి సమస్యలతో సంబంధంకలిగి వారిచేతనే ఎన్నికచేసుకోబడిన ప్రతినిధులద్వారానే పరిపాలన జరిపించబడుతోందనీ వివరించారు.

మీరు చేసే ప్రతి అభివృద్ధి పనికీ యథోచితంగా సహకరించడానికి ప్రభుత్వం నిర్వాదానన్నద్ధమై వున్నది.సమస్యలను అన్యోన్య సేవాసహకారాలద్వారా, పరస్పర సామరస్యంతో పరిష్కరించుకోవచ్చును. అంతర్జాతీయంగా కూడా మన విధానం విశిష్టమైనదిగాపరిగణింపబడుతోంది. ప్రణాళికా నిర్వహణ ద్వారా మనం యెన్నోపనులను నిర్వహించుకొంటూ వున్నాము. పట్టణాలలో నివసించే నాగరకులు పల్లెల్లో నివసించే ప్రజలూ కర్మాగారాల్లోపని చేసే కార్మికులూ విశేషమైన కృషిచేసి అభివృద్ధినందాలి. ప్రభుత్వంద్వారా వారికి కావలసిన అన్ని రకాల ప్రోత్సాహ సహకారాలను వినియోగించుకోవాలి అని శ్రీరామచంద్రారెడ్డి అన్నారు. సమావేశానికి ఇల్లెందు తాలూకా రైతులు, కూలీలు హరిజనులు మూడువేల మంది వరకూ వచ్చారు.

రేపు మధ్యాహ్నం 12-30 నుండి
జమ్ఖుద్ మహల్ లో ప్రారంభము

ఎన్నడూ తెరపైకి రానటువంటి అత్యుత్తమ కథావస్తువు.

డీలక్స్ ఫిలిమ్స్
"అప్నా హాథ్ జగన్నాథ్"

తా॥ కిషోర్ కుమార్, సయీద్ ఖాన్, నజీర్ హుస్సేన్, సబితాచటర్జీ, రషీద్ ఖాన్ అండ్ లీలాచిట్నీస్.

దర్శకత్వం: మోహన్ సైగల్. సంగీతం ఎస్. డి. బర్మన్.

ఒకే ప్రాయం:
జమ్ఖుద్ మహల్ హైద్రాబాద్. శుక్ర, శని, ఆదివారములు: 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30.
అజంతా సికింద్రాబాదు. శుక్ర, శని, ఆదివారములు 3 ఆటలు: 3-30, 6-30, 9-30

(Trupix) నవయుగ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

మహాకవుల రచనలలో వారి జీవితమూ, పరిసరాలు ఎంతో ప్రభావాన్ని చూపిస్తాయి. ఈ సత్యం కాళిదాసు రచనలకు జీవితానికి ఎలా సరిపోయింది చూడండి.

సారణి వారి
మహాకవి కాళిదాసు

తారలు: నాగేశ్వరరావు, శ్రీరంజని, రాజసులోచన, ఎస్. వి. రంగారావు, రేలంగి, లింగమూర్తి, కుచలకుమారి.

దీపక్ హైదరాబాదు. ఆటలు: 2-00, 5-45, 9-30 గం॥
ప్యారడైజ్ సికింద్రాబాదు. ఆటలు: 5-45, 9-30 గం॥

మరియు రామా - వరంగల్.

(Nima) —నవయుగ రిలీజ్.

రేపు మధ్యాహ్నం 12-30 గం॥ ప్యాలెస్‌లో ప్రారంభం

గగుర్పాటు కలిగించు గొప్ప సాహసకృత్యములు గల ఉత్తమ చిత్రం.

సార్ల్యాండ్ ప్రొడక్షన్స్ * డాకా *

తా॥ అశోక్ కుమార్, నిరూప్ రాయ్, ప్రాణ్, స్మృతివిశ్వాస్, బద్రిప్రసాద్

దర్శకత్వం: నానాభాయ్ భట్. సంగీతం: చిత్రగుప్త.

ఒకే ప్రాయం:
ప్యాలెస్ హైద్రాబాదు. శుక్ర, శని, ఆదివారములు, 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30.
రాజేశ్వర్ సికింద్రాబాదు. శుక్ర, శని, ఆదివారములు. 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

(Trupix) —మ్యూజికల్ ఫిలిమ్స్ విడుదల.

సహకార మార్కెటింగ్ అభివృద్ధి

ఆంధ్రకు రు. 49.10 లక్షలు, తెలంగాణకు రు. 20.79 లక్షలు కేటాయింపు

హైదరాబాద్, ఏప్రిల్ 13

1960-61లో ఆంధ్రప్రదేశ్‌లో కోఆపరేటివ్ మార్కెటింగ్ అభివృద్ధికై ఆంధ్రప్రాంతానికి రు. 49.10 లక్షలు, తెలంగాణకు రు.20.79లక్షలు. కేటాయించబడినవి.

ఆంధ్ర ప్రాంతానికి ఆయ్యేఖర్చులోద్ధి ప్రాథమిక సహకార సంఘాల వాటా నూలనిధి క్రింద యిచ్చే రు. 8 లక్షలు, గిడ్డంగుల నిర్మాణానికిగాను రు. 12 లక్షలు, ప్రాసెసింగ్ యంత్రాల స్థాపనకు రు. 9 లక్షలు, పొగాకు ఉత్పత్తిదార్లకు ఋణాలు సబ్సిడీలకుగాను ఇచ్చే రు. 5 39 లక్షలు చేరియుండును.

తెలంగాణకు కేటాయించిన రు. 20.79 లక్షలలో, రు. 2.50 లక్షలు ప్రాథమిక మార్కెటింగ్ సంఘాల వాటా నిధికి విరాళం క్రింద, రు. 5 81 గిడ్డంగుల నిర్మాణానికి మరియు రు 6 లక్షలు ప్రాసెసింగ్ యంత్రస్థాపన కయ్యేఖర్చులు కూడియుండును.

నేపాలీ నాణెం చెలామణి

ఖాట్మండు, ఏప్రిల్ 13

నేటినుండి నేపాల్ అంతటా నేపాల్ నాణెం ప్రవేశపెట్టబడుతున్నది. ఇప్పటివరకు ఈ దేశంలో భారత నాణెమే అధికంగా చెలామణి అవుతూ ఉండేది. నేపాల్ రూపాయలు 160 కి నూరు భారత రూపాయలు సమానం.

దేశోద్ధారకుని వర్ధంతి

పామర్రు, ఏప్రిల్ 13

శ్రీ భారతీ సమితి ఆధ్వర్యమున దేశోద్ధారక, కళా ప్రపూర్ణ విశ్వదాత శ్రీ కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు 22వ వర్ధంత్యుత్సవము జరిగింది.

శ్రీ కోగంటి దుర్గామల్లికార్జునరావు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ నాగేశ్వరరావు పంతులు మహాపురుషులనిచెప్పి పంతులుగారి సమగ్రచరిత్రను ఈ సంవత్సరము పోటీకి నిర్ణయించినందులకు ఆంధ్ర సాహిత్యఎకాడమీ వారిని అధ్యక్షులు కొనియాడారు.

పంతులుగారు పత్రికా సంపాదకులు సంఘ సంస్కర్తలు, దేశభక్తులు వారు ప్రవేశించిన ఉద్యమమేలేదు. వారు ఆంధ్రదేశానికి అపారమయిన సేవ చేశారు. మహాత్మాగాంధి ప్రశంసలందుకొన్నారు. వారు మరువరాని మహాపురుషులు, వారికి శాశ్వతమయిన స్మారక చిహ్నమును ఆంధ్రప్రదేశ్ రాజధానియయిన హైద్రాబాదులో నెలకొల్పుట యవసరమని శ్రీయుతులు టి. వీరాంజనేయులు, చాగంటి శరభయ్య, తుర్లపాటి తిరుమలరావులు ప్రసంగాల్లో సూచించారు.

రెండంతస్థులభవనం పరశురామప్రీతి

కొల్లాపూర్, ఏప్రిల్ 13

కొల్లాపురంలోని జనసమ్మర్దపుప్రాంతంలో ఒక రెండంతస్థుల మేడ పరశురామప్రీతికాగా 20 వేలవరకు నష్టం సంభవించింది. గతరాత్రి జరిగిన యీ ప్రమాదంలో మూడు గంటలపాటు ఫైరింజన్లు మంటలార్పడానికి పాటుపడ్డాయి.

సంస్కృత భాషా ప్రచారసమితి ఫలితాలు

హైద్రాబాద్, ఏప్రిల్ 13

సంస్కృత భాషా సమితి ఆధ్వర్యాన ఫిబ్రవరి 29 న జరిగిన పరీక్షల ఫలితాలు ఇవి:

ప్రథమ తరగతి: 17, 19.

ద్వితీయ: 2, 6, 10, 15, 20, 29,31.

తృతీయ: 1, 4, 7, 11, 12, 13, 18, 21, 22, 23, 24, 25, 26, 30, 32, 33, 34.

మధ్యమ; ప్రథమ తరగతి: 7, 13.

ద్వితీయ: 1, 3, 5, 6, 8, 10, 12

తృతీయ: 2, 4, 9.

ఉత్తమ; ప్రథమ తరగతి: 1, 4, 6.

ద్వితీయ: 7, 8, 9, 10, 13, 15, 16, 19.

తృతీయ: 5, 11, 12, 14, 17, 18.

మహబూబ్‌నగర్ జిల్లాలో వ్యవసాయపు బావుల త్రవ్వకం

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 13

ప్రధానంగా బావుల త్రవ్వకానికై వర్తమాన సంవత్సరంలో రు. 2లక్షలు ఈ జిల్లాకై ప్రభుత్వం కేటాయించినది. ఇప్పటి వరకు 800 బావులకై డబ్బు మంజూరు చేయబడినది.

న్యూయార్కు పత్తి

న్యూయార్కు, ఏప్రిల్ 13

ప్రారంభము	32	56
ముగింపు	32	57

ఇందూరులో నాటక కవితా పోటీలు

శ్రీరామ నవరాత్యుత్సవ విశేషాలు

నిజామాబాద్, ఏప్రిల్ 13

నిజామాబాదు (ఇందూర్) గంజి గోశాలలో శ్రీరామ నవరాత్ర సంఘమువారు శ్రీ ఐ. యస్. శర్మ రాధాకిషన్ సోని ఆధ్వర్యమున స్వస్తిశ్రీ శార్వరి నామసంవత్సర చైత్రశుద్ధ పాడ్యమి మొదలు దశమి వరకు (28-3-60నుండి 6-4-60) శ్రీరామ నవరాత్ర్యుత్సవములు జరిపినారు.

జిల్లా కలెక్టరు శ్రీ జి. నారాయణ చెట్టి ఉత్సవాలకు ప్రారంభోత్సవము జరిపిరి శ్రీఫణిభట్ల వెంకటప్పయ్యశాస్త్రి పంచాంగ శ్రావణముతో, శ్రీమద్రామాయణ ప్రాశస్త్యము వివరించారు.

మరునాడు శ్రీ పి. యల్. యన్. శర్మ అధ్యక్షతన శ్రీ కర్రా సూర్యనారాయణశాస్త్రి కావ్యగానము జరుపబడినది. ఆ మరునటిదినం శ్రీ పి. వి. సోమయాజులు అధ్యక్షతన శ్రీ ఫణిభట్ల వెంకటప్పయ్య కవితాగానము చేశారు.

31-3-60 శ్రీ శ్రీనివాసపార్టీవారిచే "విరాటపర్వము" బుర్రకథ, లలిత కళామండలి వారిచే "దొంగవీరడు" నాటకం 31న ప్రదర్శించబడినవి.

శ్రీ రాధాకృష్ణమూర్తి అధ్యక్షతన ఏప్రిల్ 1 నాడు శ్రీమాన్ సంతాన గోపాలాచార్యులచే "వాలివధ" ఉపన్యాసము జరుపబడినది. తరువాత జనతా నాట్యమండలి (బోధన్)చే "తెలుగుతల్లి" నాటకము ప్రదర్శించబడినది.

శ్రీ వాడపల్లి మురహరిరావు అధ్యక్షతన శ్రీ పరబ్రహ్మశాస్త్రి చే అధ్యాత్మ రామాయణోపన్యాసము, శ్రీరామకృష్ణశర్మగారిచే కావ్యగానం ఆమరునాడు జరుపబడినవి పిదప ఝాన్సీఆర్ట్సు థియేటర్స్‌చే "లంకెబిందెలు" నాటకము ప్రదర్శింపబడినది. ఏప్రిల్ 3వతేదీన డాక్టరు దివాకర్ల వేంకటావధాని అధ్యక్షతన, శ్రీ పి. వి. యల్. వి. ప్రసాదరావుచే "అష్టావధానము" జరుపబడినది. తర్వాత శ్రీ పంచాగ్నుల విశ్వనాథ భాగవతార్ చే "భక్తరామదాస్" హరికథ చెప్పబడినది.

కుమారి వి. బి. కనకదుర్గ, కుమారి కె. శారదాకుమారి, శ్రీ కె. బి. కె. మోహనరాజులు (రేడియో గాయకులు) 4వ తేదీన శాస్త్రీయ లలిత సంగీతకచేరీలు జరిపారు.

జిల్లాకోర్టు మున్సిఫ్ శ్రీ గోవింద రావుజోషి అధ్యక్షతన శ్రీసీతారామ కల్యాణమహోత్సవము ఊరేగింపుతో 5వ తేదీన జరిగినవి. రాత్రి హిందీలో తులసీ రామాయణముజగన్ మోహన్ లాలుచే ప్రవచనము జరుపబడినది. అధ్యక్షులవారిచే లలితకళా మండలి అధ్వర్యమున జరుపబడిన "దొంగవీరడు" "లంకెబిందెలు" "తెలుగుతల్లి" నాటకములకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమానములు ఇవ్వబడినవి. పిమ్మట భగవద్గీత, నృత్యరూపకము శ్రీ హనుమంతరావుచే ప్రదర్శించబడింది.

కవితా పోటీలలో శ్రీ బులుసు వెంకటేశ్వర్లకు ప్రథమ బహుమతి శ్రీ కొమాండూరు రామానుజాచార్యులకుద్వితీయ బహుమతి.శ్రీ కట్టాసూర్యనారాయణశాస్త్రికితృతీయబహుమతు లివ్వబడినవి. పిదప శ్రీ కె. ప్రసాదరావుచే హరికథా కాలక్షేపము జరుపబడినది. తుదిదినం విందలకు అన్నదానం జరుపబడింది.

మాతృమూర్తులుగా మహిళలపట్ల ఆదరం

ముఖ్యమంత్రి ప్రస్తావన

గద్వాల, ఏప్రిల్ 13

స్త్రీలు మాతృమూర్తులుగా సంఘంలో ఉన్నతస్థానాన్ని ఆక్రమించాలని యిచ్చట జరిగిన ఒక బహిరంగసభలో అధికంగా పాల్గొన్న స్త్రీలను ఉద్దేశించి ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యగారు ఉద్బోధించారు. స్త్రీలు సృజనాత్మక శక్తిగలవారని వారిప్రేరణ, ప్రోత్సాహాల వల్లనే దేశములో మహానాయకులుగా ఎందరో కీర్తిగాంచారని కావున మాతృమూర్తిగ స్త్రీకి సంఘంలో సముచిత గౌరవమివ్వాలని చెప్పారు. మధ్యతరగతి గృహిణులు వారి ఆదాయాన్ని అధికం చేసుకొనుటకు ఏదయినా చేతిపనులు నేర్చుకోవాలన్నారు శ్రీ సంజీవయ్య.

ఇండో - పాకిస్తాన్ సరిహద్దుల్లో ప్రశాంతత

న్యూఢిల్లీ, ఏప్రిలు 13

ఉభయ దేశాల సరిహద్దు వివాదాల పరిష్కారానికి ఈమధ్య సంప్రతింపులు జరిగిన తర్వాత ఇండియా-పాకిస్తాన్ల సరిహద్దు సంఘటనలు చాలవరకు తగ్గాయని పంగార్కర్ ప్రశ్నకు ప్రధాని నెహ్రూ నేడులోకసభలో వ్రాతమూలకంగా సమాధానమిచ్చారు.

బస్‌రూట్ల జాతీయకరణ పట్ల జిల్లాకాంగ్రెస్‌విమర్శ

ఏలూరు, ఏప్రిల్ 13

పశ్చిమగోదావరిజిల్లా కాంగ్రెసు సర్వసభ్య సమావేశము యిక్కడ జరిగినప్పుడు కృష్ణాజిల్లాలో జాతీయము చేయబడిన ట్రాన్సుపోర్టు సర్వీసులు సరిగా పనిచేయడము లేదని చాల మంది సభ్యులు విమర్శించారు.

చాల రూట్లలో బస్‌ల సంఖ్య తగ్గడము, సర్వీసు సరిగా ఉండక పోవడం వలన ప్రభుత్వానికి చాల నష్టమురావడమేగాక, ప్రయాణీకులు చాల ఇబ్బందులకు గురికావలసి వస్తున్నదని పేర్కొన్నారు.

పశ్చిమగోదావరిజిల్లాకుకూడదోడ్డు రవాణాను విస్తరింపజేయడంవలన జాతివ్యతిరేకశక్తులు బలపడగలవని పలువురుసభ్యులు భావించారు.

ఈవిషయమై బస్ యజమానులు, బస్ ఉద్యోగులు. ప్రజలభావాల్ని ప్రభుత్వానికి తెలియజేయడానికి సమావేశం అధ్యక్షుడికి అధికారమిచ్చినది.

కాంగ్రెసులో సోషలిస్టులు ప్రజాసోషలిస్టుల ప్రవేశంపట్ల హర్షం వెలిబుచ్చుతూ ఒకతీర్మానం చేయబడింది. స్వామీసీతారాంమృతికి సంతాపం తెలపబడింది.

తృతీయప్రణాళికలో నౌకాపరిశ్రమ

ఎక్కువ సొమ్ము కేటాయింపు

బొంబాయి, ఏప్రిల్ 13

తృతీయ ప్రణాళికలో నౌకా పరిశ్రమకు యితోధికంగా సొమ్ము కేటాయించవలసిన ఆవశ్యకతను గురించి, అత్యధిక ప్రాధాన్యం యివ్వవలసిన అవసరాన్ని గురించి జాతీయ నౌకా పారిశ్రామిక మండలి అధ్యక్షులు, శ్రీ జె. ఎల్. మెహతా వ్యక్త పరచిన అభిప్రాయాలను ఆ మండలి ఏకగ్రీవంగా బలపరిచింది.

కేంద్ర రవాణా, కమ్యూనికేషన్‌ల మంత్రిత్వ శాఖకు యీ విషయమై అభ్యర్థన పంపుకోవాలని యీమండలి నిర్ణయించింది ఈ మండలి ప్రతినిధులు కేంద్ర రవాణా, కమ్యూనికేషన్‌ల మంత్రినీ, ప్రణాళికా సమితి సభ్యులనూ కలుసుకుంటారు.

నౌకా పరిశ్రమాభివృద్ధి కృషిలో పబ్లిక్ రంగంపాత్రను గుంచి, ప్రైవేటుపబ్లిక్ రంగాలమధ్య సంబంధాన్ని గురించి పార్లమెంటు అంచనాల సంఘం చేసిన సిఫార్సులను యీ మండలి పరిశీలించింది. వీటిని సమగ్రంగా పరిశీలించేందుకు శ్రీ జి. ఎల్. మెహతా అధ్యక్షత క్రింద యీ మండలి ఒక సంఘాన్ని నియమించింది.

హిందూస్థాన్ నౌకా నిర్మాణ కేంద్రంలో నౌకల నిర్మాణాన్ని గురించి గూడా యీమండలి చర్చలుజరిపింది ఆ కేంద్రం మేనేజింగు డైరెక్టరు, కమోడోర్ బి. ఎస్. వీరే ఆ కేంద్రం ఎదుర్కొంటున్న సమస్యలను గురించి, వాటిని అధిగమించేందుకు తీసుకుంటున్న చర్యలను గురించి వివరించారు. అధ్యతన భావిలోనే యీ నౌకానిర్మాణం నిర్వహణలో మెరుగుదల కనిపించగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తపరిచారు.

హిందూమహాసభ 45వ సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13

ఈ సంవత్సరం మేనెలలో మయిసూరు రాష్ట్రంలోని షిమోగా లో జరుగనున్న అఖిలభారతహిందూమహాసభ 45వ సమావేశం అధ్యక్షుడుగా మహాసభ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. జి. దేశపాండే ఎన్నుకోబడ్డారు.

కాంగ్రెసు సభ్యత్వం తగ్గుదల

ఏలూరు, ఏప్రిల్ 13

పశ్చిమగోదావరిజిల్లాలో గత సంవత్సరం 49 వేలమంది కాంగ్రెసు సభ్యులుండగా యీసంవత్సరం 20వేలమందే సభ్యులుగా చేరారని జిల్లాకాంగ్రెసు నాయకుడు శ్రీమూర్తిరాజుఅన్నారు ఈసంవత్సరం వివిధకాంగ్రెసు సంఘాలకు ఎన్నికలుజరగకపోవడమే ఇందుకు కారణమన్నారు.

మార్నింగ్‌షో
ఏప్రిల్ 14, 15, 16, 17 తేదీలలో
ఉ॥ 11-30 గం॥
సంతోషం
(తెలుగు)
తా: ఎన్. టి. రామారావు, అంజలి, రేలంగి, జమున.
సుభాష్ టాకీస్
ముషీరాబాద్.
Bahar.

సియోల్‌లో ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలు

మూడు రోజుల వరకు ఉన్నత పాఠశాలల మూసివేత

సియోల్, ఏప్రిల్ 13

గతమూడురోజులుగా తిరుగుబాటు జరుగుచున్నమాసాన్‌లో నేడుప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలు వెల్లువగా బయలేరాయి. వెయ్యిమంది మాసాన్ పోలీసుబలం సాయుధులై నిలువగా 5వందల మంది ప్రదర్శకులు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలిస్తూ నగర వీధులగుండా తిరిగారు. వారిని చెదరకొట్టుటకు జలయంత్రాల ద్వారా నీళ్ళు చిమ్మారు. ఊరేగింపులలో విద్యార్థులు పాల్గొనకుండా వుండుటకు మూడు రోజులు ఉన్నత పాఠశాలలన్నీ మూసివేయబడినవి. నిన్న రాత్రి 7 గంటల నుంచి ఉంచబడిన కర్ఫ్యూను ధిక్కరించి ప్రదర్శకులుస్థానికటౌన్‌హాలును, గ్రామ ఆఫీసును విధ్వంసమొనర్చారు. తదుపరి వారు పోలీసుస్టేషన్‌పై దాడిచేయ ప్రయత్నించగా ఆ మసక చీకటిలో పోలీసులు గాలిలో తుపాకులు కాల్చి మూకలను తరిమికొట్టారు. మూడు గంటలకు పైగా సియోల్‌లో ఊరేగింపులు జరిగినవి. 40వేల పోలీసు సిబ్బందికి అధికారియైన మంత్రి శ్రీ హింగ్ జిన్ కి ఒకప్రకటనలో ఎట్టితిరుగుబాటు జరిగినా తీవ్రంగాఎదుర్కోబడుతుందని నిందితులు కఠినముగా శిక్షింపబడుతారని హెచ్చరికచేశారు. మాసాన్‌లోని విద్యుత్ యంత్రాగారాన్ని కాపాడుటకు 60 మంది సైనిక పోలీసులుపంపబడ్డాడు.రక్తపాతంకాకుండా చూడవలసినదిగా పోలీసులకు గట్టి హెచ్చరిక చేయడంవల్ల పోలీసులకు, ప్రదర్శకులకు మధ్యఘెట్టితీవ్రఘర్షణా జరుగలేదు.

జనసామాన్యానికి న్యాయచట్టాల అవగాహన

అత్యవసరమని భారతప్రధాన న్యాయమూర్తి అభిభాషణ

పాట్నా, ఏప్రిల్ 13

జనసామాన్యం సాధారణసంస్కృతిలోభాగంగా న్యాయశాస్త్రాధ్యయనం చేయాలని నేడు ఇచటజరిగిన అఖిలభారత న్యాయశాస్త్ర అధ్యాపకుల తృతీయ సమావేశాన్ని ప్రారంభిస్తూ భారత ప్రధాన న్యాయమూర్తి శ్రీ బి.పి సిన్హా అన్నారు. ప్రతిపౌరుడు తనదేశపు న్యాయచట్టాలను తెలిసికొని వుండాలని. వాటిని తెలియక చేసినంతమాత్రాన నిర్దోషి కాజాలదన్న సామెత సహేతుకమైనదని కూడ ఆయనఅన్నారు

న్యాయచట్టాలు ప్రస్తుతమున్నట్టు జటిలముగాకాకసరళంగా,సువిదితంగా వున్న యెడల అందరు తెలుసుకొనుటకు వీలుగానుండునన్నారు. నాగరికత పెరిగినకొద్దీ మానవసంబంధాలు క్లిష్టతరమౌతున్నట్టుగానే న్యాయచట్టాలుకూడా శరవేగంతో పెరుగుచుండుటచే ఒకస్థితిలో న్యాయశాస్త్రాన్నే వృత్తిగా పెట్టుకున్నవారికి గూడ వాటిని అర్థంచేసుకొనుట కష్టం అవుతున్నదన్నారు.న్యాయవాదులస్థితే ఈ విధంగా అయినప్పుడు సామాన్య పౌరుల సంగతి చెప్పనవసరమే లేదన్నారు. సంఘంలో తెలివితేటలుగలవాడుగా మెలగవలెనన్న ప్రతివారూ న్యాయశాస్త్రాన్ని అవగాహన చేసుకోవాలన్నారు శ్రీ సిన్హా.

దేశంలో పిచ్చివారిని గురించి త్వరలో సర్వే

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13

దేశంలోని పిచ్చివారిని గురించి త్వరలో సర్వే జరపబడుతుందని ఆరోగ్యమంత్రి శ్రీ కర్మార్కర్ నేడు లోకసభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ చెప్పారు.

ప్రపంచములోని మిగిలిన దేశాలముఖ్యముగా బ్రిటన్, అమెరికాలతో పోల్చితే భారత దేశములో పిచ్చివారి సంఖ్య తక్కువని ఆయనన్నారు. దేశమంతా పిచ్చి ఆసుపత్రులలో మొత్తం 90,000 బెడ్లున్నవి. వాటి సంఖ్యను హెచ్చించాలని అనుకొంటున్నామన్నారు.

లేట్, నవాబ్ సాలార్ జంగ్ బహదూర్ సేకరించిన నగల
8 రోజుల వేలం అమ్మకము
రిసీవర్, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఉత్తరువు ప్రకారము లేట్ నవాబ్ గారి సిటిప్యాలెస్‌లో ఏప్రిల్ 23, 24, 25 తేదీలలో వేలం వేయబడును. 4 రోజుల ముందుగా తనిఖీ చేసుకోవచ్చును. అమ్మకము యొక్క పూర్తి జాబితాకు సంప్రదించండి:
జె. మూసా & సన్స్
ప్రఖ్యాత, గవర్నమెంట్ & పబ్లిక్ ఆక్షనీర్స్
హైద్రాబాద్, ఫోన్ నెం: (5111)

దివాన్ దేవిడి వద్ద
17-4-1960 ఆదివారం 10-00 గం॥
గొప్పవేలం
తాండూరులో ప్రఖ్యాతి గాంచిన మిల్లుయొక్క వస్తువులు పెద్ద మొత్తములోగల రంగూన్ టేక్‌వుడ్ దూలములు, రాట్టర్లు, తలుపులు, కిటికీలు, జింక్‌షీట్లు, ఐరన్ గర్డర్లు, పెద్దమొత్తములో గల మిషనరీ భాగములు, ఐరన్ స్క్రాప్ మరియు ఫర్నిచర్, క్రాకరీ, డ్యూరీలు, సైకిళ్ళు. అనేకరకముల గృహోపకరణ వస్తువులు గలవు.
16-4-1960 తనిఖీ.
జే మూసా అండ్ సన్స్, ఆక్షనీర్స్.

హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్

వాయిదా వేయబడిన హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ సమావేశము 18-4-1960 తేదీని సాయంత్రము గం॥ 4-00 లకు చారుష్టఫాలోని కార్పొరేషన్ హాలులో యీ క్రింది అంశములు చర్చించుటకు జరుగును:

23-3-1960 తేదీ గల అజెండా నెం. 23 లోని 12 మొదలు 24 అంశములు మరియు 28-3-1960 తేదీ గల సప్లిమెంటరీఅజెండా నెం. 24 లోని 25 వ అంశము.

(ఆర్. ఆర్. మహేంద్ర)
మునిసిపల్ సెక్రెటరీ.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
టెండరు ప్రకటన

1. పని పేరు: పదునొకండు ద్విగది గృహ నిర్మాణము, ముప్పదితొమ్మిది వక గది గృహ నిర్మాణము. కర్మాగార పారిశ్రామికుల నివాస ప్రదేశము, ఘట్కేశ్వర్ (బ్రూక్‌బాండు తేయాకు కర్మాగార సమీపమున)
2. ధరవత్ మొత్తము రూ. 4277/-
3. కంట్రాక్టుయొక్క ఫారము నె-2 (చిల్లర పని)
4. టెండరు స్వీకరించుటకు కడపటి తేది 7 మే 1960 సం॥
5. పని ముగింపు మార్కౌట్ యిచ్చిన తేదీనుండి ఆరు నెలల గడువులోపల.
6. టెండరు ఫారములు ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్ సి. ఐ. బి. డివిజన్ నెం. 2, బషీర్‌బాగ్, హైద్రాబాద్ గారి కార్యాలయము నుండి 15 ఏప్రిల్ 1960 సం॥ తదుపరి పొందగలరు.

మిగతా వివరములకొరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్ డివిజన్ నెం. 2 సి. ఐ. బి. కార్యాలయమునుండి పనిచేయు రోజున పొందవచ్చును.

లేట్, నవాబ్ సర్ సైఫ్ నవాజ్ జంగ్ యొక్క
విభక్త మాతృక ఆస్తి వేలం
18-4-1960 సోమవారం ఉ॥ 10-00 గం॥

నగర కేంద్రంలో చార్‌మినార్ సమీపమున లాడ్‌బజార్‌లో గల అందమైన రెండంతస్తులుగల దేవిడి మరియు స్వాధీనములో వున్న వివిధములైన 8 బ్లాకులు, 5 ఇతర చిన్నగృహములు, మర్లీలు, ప్లాటులయుక్తముగా బహిరంగ వేలములో యెక్కువ పాటదారుకు అమ్మబడును. వివరములుగల కరపత్రములు పంపిపెట్టబడుచున్నవి.

జె. మూసా అండ్ సన్స్,
ఆక్షనీర్స్. ఫోన్: 5111.

Edited